www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 23-2-2025 సంపుటి : 21 సంచిక : 158
Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam
పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-

గ్రూప్2పై
# గందరగోళం
## గ్రూప్-2 వాయిదాకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కోర్టులో మార్చి 11న విచారణ..**
అప్పటి వరకు వాయిదా వేయాలని ఏపీపీఎస్సీకి లేఖ
సీఎం చంద్రబాబు




## గ్రూప్2 పై తప్పుడు ప్రచారం..
### ఏపీపీఎస్సీ ఛైర్‌పర్సన్ ఆగ్రహం..

**అమరావతి, (నినాదం):** గ్రూప్-2 పరీక్షలు వాయిదా అంటూ సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని ఏపీపీఎస్సీ ఛైర్‌పర్సన్ అనురాధ తెలిపారు. రేపు ఆదివారం జరిగే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు యథాతథంగా జరుగుతాయని వెల్లడించారు.




ఏపీపీఎస్సీ వ్యవహారంపై
## సీఎం అసంతృప్తి
2వ పేజిలో..


2వ పేజిలో..

## పాక్ జైలు నుంచి 22మంది మత్స్యకారుల విడుదల

**లాహోర్, (నినాదం):** పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. గతకొంతకాలంగా వీరు కరాచీ కారాగారంలో మగ్గుతున్నారు. వీరంతా అంతర్జాతీయ జలసంధిని దాటినందుకు అరెస్ట్ అయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం



ఉన్నతాధికారి ఇంట్లో
## ముగ్గురు మృత్యువాత
### హత్యా..ఆత్మహత్యా అన్న అనుమానాలు దర్యాప్తు చేపట్టిన పోలీసు విభాగం


**తిరువనంతపురం, (నినాదం):** కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతహోదాలో ఉన్న ఓ అధికారి ఇంట్లో మరణాలు మిస్టరీగా మారాయి. ఆయనతో పాటు తల్లి, సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మనీశ్ విజయ్ కొచ్చిలో సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆఫీసుకు నాలుగు రోజులు సెలవులు

2

మిర్చి రైతులు
# ఆందోళన వద్దు
### మిర్చి రైతుల సమస్యలపై సీఎం సమావేశం

**అమరావతి, (నినాదం):** మిర్చి రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబుతో రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు శనివారం ఏపీ సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు మన్నవ సుబ్బారావు వెల్లడించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు తెలిపారు.

2వ పేజిలో..




హోలీ పండుగపై
## వివాదాస్పద వ్యాఖ్యలు
### బాలీవుడ్ కొరియోగ్రాఫర్‌పై కేసు



**న్యూఢిల్లీ, (నినాదం):** ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్, దర్శకురాలు, నిర్మాత ఫరా ఖాన్ మతపరమైన వివాదంలో చిక్కుకుంది. ఇటీవలే ఆమె సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ అనే టీవీ షోలో హోలీ పండుగ గురించి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఆమె మాట్లాడుతూ.. **సారే చాప్రీ లోగోన్ కా ఫేవరెట్ ఫెస్టివల్ హోలీ హోతా హై.** అని అన్నారు. దీని అర్థం హోలీ అనేది చాప్రీ అనే ప్రజలకు ఇష్టమైన పండుగ. చాప్రీ అనే పదం ఇండియాలో అవమానకరంగా లేదా తక్కువస్థాయి వ్యక్తులను సూచించే పదంగా వాడుతుంటారు. దీంతో ఫరా ఖాన్ చేసిన వ్యాఖ్యలపై ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నారు నెటిజన్లు. హోలీ వంటి హిందూ పండుగను ఫరా అవమానిం చారని, ఆమె వ్యాఖ్యలు మతపరమైన సెంటిమెంట్స్‌ను గాయపరిచాయని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సోషల్ మీడియాలో కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

మోడీ ప్రిన్సిపల్ సెక్రటరీ2గా
## శక్తికాంత దాస్



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత ప్రధాని నరేంద్ర మోడీ 'ప్రిన్సిపల్ సెక్రటరీ-2'గా ఆర్‌బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఈ శనివారం సాయంత్రం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. శక్తికాంత దాస్ నియామకం ప్రధానమంత్రి పదవి కాలంతో పాటు.. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు "కో-టెర్మినస్"గా ఉంటుంది.

02

యూట్యూబ్ ఛానల్
## ముసుగులో వ్యభిచారం
2వ పేజిలో..

# నేను ఏ విచారణకు రాను..
### నాకు ఎలాంటి నోటీసులు అందలేదు.. భూకబ్జాలపై వైసీపీ ఎమ్మెల్యే

**కడప, (నినాదం):** భూకబ్జాలపై రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి స్పందించారు. "నేను నా కుటుంబం ఎలాంటి భూములు ఆక్రమించలేదు.. ఆక్రమించినట్లు గుర్తిస్తే ఆ భూముల ప్రభుత్వం తీసుకోవచ్చు. మా గ్రామంలో నేను నా కుటుంబం ఇళ్ళు కట్టుకున్నాం. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఇచ్చిన నోటీసులు నాకు అందలేదు.. నేను ఎలాంటి విచారణకు హాజరుకాను.. నాపై ఆరోపణలు ఇప్పటివి కావు. కడప పర్యటనకు వచ్చినప్పుడు నారా లోకేష్ కూడా ఆరోపించారు. నేను భూముల ఆక్రమించి ఉంటే తీసుకోమని ఏనాడో చెప్పాను" అంటూ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి స్పష్టం చేశారు.



2వ పేజిలో..

20 ఏళ్లు ముందే రాజకీయాల్లోకి వచ్చి ఉంటే
## మరోలా ఉండేది
### కమల్‌హాసన్

2వ పేజిలో..



బొత్స వ్యాఖ్యలు
## హాస్యాస్పదం
### మంత్రి కొండపల్లి



రాష్ట్ర రైతులు, వ్యవసాయం దండగ అనే భావన సీఎం చంద్రబాబు మనసులో ఇంకా ఉందని ఎమ్మెల్సీ బొత్స ఆరోపించారు. కాగా ఈ వ్యాఖ్యలపై మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు స్పందిస్తూ.. బొత్స వ్యాఖ్యలు హాస్యాస్పదం అని అన్నారు.
**అమరావతి, (నినాదం):**

2వ పేజిలో..

అసెంబ్లీ సమావేశాలకు
# మాజీ సీఎం జగన్!
### పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమావేశాలపై కీలక ఆదేశాలు



ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో మాజీ సీఎం, వైఎస్ఆర్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు రోజుల్లో జరగనున్న ఏపీ బడ్జెట్ సమావేశా లకు హాజరు కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమావేశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ సమావేశాలకు తప్పక హాజరు కావాలని అధిష్టానం ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. అంతేగాక ఈ నెల 24న ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

2వ పేజిలో..

# ఖజానా ఖాళీ




### 2019-2024 కాలంలో అప్పులు పెరిగాయి.
## సంక్షేమ పథకాల పేరుతో ఆర్థిక విధ్వంసం
### శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి యనమల

**తిరుమల, (నినాదం):** ఏపీ ఖజానా అంతా ఖాళీ అయిందని దానికి తోడు విపరీతంగా అప్పులు కూడా ఉన్నాయని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏం బాలేదని ఆయన తెలిపారు. రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిందని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర అప్పుల్లోకి నెట్టిందన్నారు. కేంద్రం ఆర్థిక సాయం చేయకపోతే తీవ్ర కష్టాలుంటాయని యనమల పేర్కొన్నారు.




కాగా విభజనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కూడా ఏపీకి ఆర్థిక కష్టాలు వెంటాడుతు న్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తున్నప్ప టికీ లోటు బడ్జెట్ మాత్రం కొనసాగుతూనే ఉంది. 201419లో కొంత మేర పర్వాలేదను కున్నా.. 2019-2024 కాలంలో ఏపీ అప్పులు భారీగా పెరిగాయి. సంక్షేమ పథకాల పేరుతో ఆర్థిక విధ్వంసం జరిగిందని అప్పట్లో నిపుణులు సైతం తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది. కానీ రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వం అమరావతి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే పలు రకాల పనులకు టెండర్లు పిలిపించింది. మరికొన్ని టెండర్లకు ఆహ్వానం పలికేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాజీ మంత్రి యనమల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

రాజస్థాన్ సీఎంకు
## బెదిరింపులు..
### చంపుతామని జైలు నుంచే వార్నింగ్ ఇచ్చిన ఖైదీ



**రాజస్థాన్, (నినాదం):** రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు హత్యా బెదిరింపులు ఎదురయ్యాయి. జైలు శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీ జైలు నుంచే ఫోన్ చేసి చంపేస్తానని బెదిరించారు. శుక్రవారం అర్ధరాత్రి రాష్ట్ర రాజధాని జైపూర్ లో ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సీఎంను చంపేస్తామని వార్నింగ్ ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టి కాల్ చేసిన వ్యక్తిని దౌసా సెంట్రల్ జైలులో ఉన్న ఖైదీ రింకు గా గుర్తించారు. లైంగిక దాడి కేసులో ఆయన జీవిత ఖైదు అనుభవిస్తున్నట్టు వెల్లడించారు. అనంతరం జైలులోనూ సోదాలు చేపట్టి ఓ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు దౌసా పోలీస్ ఉన్నతాధికారి గురు శరణ్ తెలిపారు.

## 41 రోజులు.. 60 కోట్ల మంది పుణ్యస్నానాలు..
### చివరి దశకు మహాకుంభమేళా



**ఉత్తరప్రదేశ్, (నినాదం):** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్దఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం లో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. గత ఐదు రోజులుగా రోజూ కోటి మందికిపైగా భక్తులు సంగమంలో నదీ స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో 41 రోజుల వ్యవధిలో ఇవాళ ఉదయం వరకూ త్రివేణీ సంగమంలో దాదాపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు

జగన్ తిరగకూడదనే
# భద్రత కుదింపు..
### వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, (నినాదం):** వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజల్లో తిరగకుండా చేసేందుకే భద్రత కుదించారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్రలు చేస్తున్నారన్నారు. ఇల్లీగల్ యాక్టివిటీలకు భద్రత కల్పించలేమని చంద్రబాబు చెప్పడం దుర్మార్గమన్నారు.

2వ పేజిలో..





## మన దేశ వ్యవహారాల్లో
# వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశ అంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది ముమ్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేక మంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిరదనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకు అండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలు న్నాయని, మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణామాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ ` అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# మనసులో మాలిన్యం ప్రమాదం!

మన ఆలోచనల్లో స్వచ్ఛత లేకపోతే, ఎన్ని ఆలయాలు సందర్శించి, ఎంతమంది దేవుళ్లను మొక్కుకున్నా లాభం లేదు. మాలిన్యంతో దేవుడిని పూజించినా ఫలితం ఉండదు. మరకత మాణిక్యాలతో అలంకరించి, సుగంధ పూలతో, వేద మంత్రాలతో పూజించినా పుణ్యం సంప్రాప్తించదు. మనసులో మాలిన్యం పెట్టుకుని స్వార్థంతో వ్యవహరించే వారిని భగవంతుగు కూడా దగ్గరకు రానీయడు. సమస్త జీవరాశి పట్ల కారుణ్య భావన కలిగి ఉండాలంటారు ద్రష్టలు. సాటి మనుషులను చిన్న చూపు చూసే మానవులు, జీవ జంతుజాలం పట్ల ఉదాత్తంగా, సమదృష్టితో ఎలా వ్యవహరించగలరు?ఈ భూమ్మీదకు వచ్చిన వాళ్లందరూ రక్తసంబంధం లేకపోయినా, మనకు భ్రాతృ సమానులే. అందరిలో తనను చూసుకునే వ్యక్తి ఉన్నత వ్యక్తిత్వం గల ఉత్తముడు. వయసుతో పాటు మనసు పరిధి విస్తృతం కావాలి. భూమ్మీద ముక్తి సంపాదించుకునే మార్గాలు ఇన్ని ఉన్నా, కారుచీకట్లో కొట్టుమిట్టాడటం మనిషికే చెల్లింది. సర్వత్రా పరిశుద్ధాత్మలు సంచరించే పుణ్యస్థలమై స్వర్గతుల్యమై విలసిల్లుతుంది. సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తిని అంతా పాటించాలి.



# గ్రామాల్లో కోతుల బెడద.. నగరాల్లో కుక్కల బాధ

## పిల్లలు,మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి

## చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం



హైదరాబాద్ :

**గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రజలమీద పడి రక్కుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటిని ఓ జైలులాగా గ్రిల్స్‌తో నిర్మించుకుంటున్నారు. స్థానిక ఎన్నికల మడావిడిలో ఇప్పుడు చాలామండి కోతుల సమస్యను తెరపైకి తెస్తున్నారు. కోతుల నిర్మూలనకు ఏం చేస్తారో చెప్పాలని అడుగుతున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం ఇన్నేళ్లయినా కోతులను తరలించే చర్యలు చేపట్టలేదు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కోతులు వాపస్ పోవాలని నినాదం ఇచ్చారు. ఆయన పోయారు తప్ప, కోతులు మాత్రం అక్కడే ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనం. అలాగే రేవంత్ సర్కార్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు.**

అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఏనాడూ ఈ సమస్యపై కనీస విచారణ కూడా చేయలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్రిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్భంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపులు అనేకమందిని బలి తీసుకున్నాయి. ఉదయం ఒంటరిగా వెళ్లలేని పరస్థితి ఉంది. నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కులు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ.. సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి.

అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖాజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ గతంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదు. మహిళలు, వృద్దులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయి. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుద్ధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉంది. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వదిలేస్తున్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి,నిబంధనల మేరకు పెంచుతున్నారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది. కుక్కల కోసం నగర శివార్లలో సషెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుంది. నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో కుక్క కరిచి ఓ బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆనాడు ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కనీస చర్యలకు ఆయన కూడా ఉపక్రమించడం లేదు.

## పద కవితా పితామహుడు
# అన్నమాచార్యుడు



**ఫిబ్రవరి 23..**
**అన్నమాచార్య వర్ధంతి**

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు, తెలుగు సాహితీ చరిత్రలో ప్రథమ వాగ్గేయ కారుడు అన్నమాచార్యుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడు కొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు.

అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందుపరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి.

"సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వాఙ్మయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

**రామ కిష్టయ్య సంగనభట్ల..**
**9440595494**

# మారని ఎయిర్ ఇండియా తీరు
## విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా
## కేంద్రమంత్రి చౌహాన్ అసహనం

న్యూఢిల్లీ, నినాదం: ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అధ్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహే నని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించగా.. స్వాతంత్యం వచ్చాక 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయం చేశారు. సుమారు 69 ఏళ్ల తర్వాత 2022లో ప్రభుత్వం విమానయాన సంస్థ ఎయిరిండియాను టాటా గ్రూప్‌నకు అధికారికంగా అప్పగించింది.

## వందనం మా సదువుల ఒడికి వేల వందనం
# హన్మాజిపేట బడి వజ్రోత్సవం

**వందనం మా సదువుల**
**ఒడికి వేల వందనం**

సర్కార్ బడి అందాల ఒడి
మా బడి జ్ఞాపకాలనిధి
తెలంగాణ భారతంలో
(1948) విలీనమవుతున్నా కాలంలోనే
1950లోనే కరీంనగర్ గడ్డపైనా
హన్మాజిపేటలోనిలయమై చుట్టుపక్కల
పది గ్రామాలను తాకి తన ఒడిలోకి
తన ఆత్మీయతతో అక్కున చేర్చుకొని
వేలమందికి విద్యాబుద్ధులు నేర్పించి
ఎందరినో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దింది.

హన్మాజిపేట మూల మీద నిలుచున్నా బడికి
ఊరి పక్కన బొల్లారం నుండి
వాగు అవతల లింగంపల్లి నుండి
మిగతా అనుకోని ఉన్నా పది గ్రామాల
విద్యార్థులకు వేల మంది విద్యార్థిని
విద్యార్థులకు విద్య నిధిని అందించింది.
అందుకే మా బడి అద్భుతమైన నిలయం.

అక్షరాలనుఅమృతంగా నూరిపోసి
కవులుగా రచయితలుగా తీర్చిదిద్దింది.
సినారే గారి లాంటి ప్రముఖులను ఈ
సమాజానికి అందించింది మన బడి.

మరేందరినో అధికారులను గురువులను
నాయకులను మరేందరినో
ఉన్నతంగా ఈ దేశానికి అందించింది మా బడి.
ఒగ్గు మిద్దె రాములు గారిని హన్మాజిపేటనే
తెలంగాణ సంస్కృతి అయి చాటింపజేసింది.
అయినా బడి అంటే
ఒక ఎమోషన్ కదా ప్రతొక్కరికి
బడి అంటే గుడిని మించే కదా
జీవితానికి గమ్యం ను చూపించేది కదా
జీవితానికి మరపురాని జ్ఞాపకం కదా!
బడి అంటే బుడి బుడి నడకలతో
సాగే బాల్యమే కదా బడి
జీవితానికి పునాదే బడి హే కదా!!
మరువలేని మధురానుభూతులే కదా!!!

పాఠశాల వజ్రోత్సవం సందర్భంగా
నేను రాసుకున్నా నా అచ్చరాలు.

మరియు విద్యను అందించినా
మా పాఠశాలకు వేల వేల వందనాలు
మాకు విద్యను అందించిన
ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలకు
కృతజ్ఞతాభివందనాలు!!
75 వ వసంతాల వజ్రోత్సవాలకు హాజరు
అవుతున్నా
పూర్వ విద్యార్థులకు నేటి విద్యార్థులకు
హన్మాజిపేట పాఠశాలకు శుభాకాంక్షలు.




దేవరాజ్ లింగంపల్లి
గ్రామం:లింగంపల్లి,
వేములవాడ మండలం,
రాజన్న సిరిసిల్ల జిల్లా

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఫిబ్రవరి 22 (నినాదం ):** నల్లబెల్లి మండలం గుండ్ల పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ కద్దూరి కట్టయ్య కుమారుడు నాగరాజు-హారికల వివాహం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వధూవరులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన వాదూ వరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా నాయకులు చింతల సాంబరెడ్డి, ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ బత్తిని రాజేందర్, మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్,పంబీ వంశీ, మాధాసి రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినిమా రంగంలోనే నూతన సాహసం

### - మరిపెడ మండలానికి దక్కిన అరుదైన గౌరవం



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామ వాస్తవ్యులు చంద్రమౌళి తనయులు శివ ప్రసాద్,హరి ప్రసాద్ లా ఆధ్వర్యంలో నిర్మించి దర్శకత్వం చేసిన లిరారాజులి సినిమాను మార్చి ఏడవ తారీఖున విడుదల చేయడం జరుగుతుంది... కావున మహబూబాద్ జిల్లాలోని యువత, విద్యావంతులు,మేధావులు అందరూ కూడా సినిమాను వీక్షించి మన ప్రాంతం నుండి సినిమాలు తీసే స్థాయికి ఎదిగిన చంద్రమౌళి తనయులు నిర్మించిన సినిమాను అందరూ చూసి ఆశ్వీరదించగలరు.సినిమా రంగం చరిత్రలోనే మొట్టమొదటిసారిగా కథానాయకుడు,కథానాయిక, సినిమా ఆర్టిస్టులు లేకుండానే ఎవరి ముఖా చిత్రాలు కనిపించకుండానే కేవలం కథ కథనంపై ఆధారపడి సినిమాను నిర్మించి పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.

## మహనీయుల స్ఫూర్తితో బీసీ వాదాన్ని ఎత్తుకోవాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 22(నినాదం ):** అగ్రవర్ణాల భావాలను ఎన్నికలతో తిప్పి కొట్టాలని బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. నర్సంపేట పట్టణం మాదన్న పెట రోడ్డు లోని బీసీ పవర్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఆబోత్ అశోక్ యాదవ్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎన్నో ఎన్నికలు చూసారని ఎన్నో ఎన్నికల్లో మీ యొక్క భాగస్వామ్యం ఉందన్నారు.తెలంగాణ ఉద్యమ భావాన్ని భుజానమోస్తుంది ఉపాధ్యాయులేనని, ఇప్పుడు బీసీ భావాన్ని భుజానం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు.బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్..ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలిస్తే తెలంగాణ రాజకీయాల్లో నూతన శకానికి నాంది పలుకుతుందన్నారు.కొన్ని దశాబ్దాలుగా బీసీలు కోరుకుంటున్న బీసీ ముఖ్యమంత్రి స్థానం మరింత చేరువవుతుందన్నారు. బీసీలు విభజించకుండా ఐక్యంగా ఉండి బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావేత్త, సామాజిక సేవకుడు.. వరంగల్ ఖమ్మం నల్లగొండ సబండ వర్గాల ప్రజల సహకారంతో స్వతంత్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కి బిసి పవర్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. పూలే వారసుల రాజ్యమే లక్ష్యంగా ఏర్పడ్డ బీసీ పవర్ బీసీలకు పవర్ చేకూర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పవర్ డివిజన్ అధ్యక్షులు సుభాష్, బీసీ పవర్ యువజన విభాగం జిల్లా కార్యదర్శి కొండి రాజేష్ , పట్టణ యూత్ అధ్యక్షులు భూస రంజిత్ ముదిరాజ్, కార్మిక విభాగం డివిజన్ నాయకులు పొనగంటి రాజు రజాక, బూసరాజ్ కుమార్ ముదిరాజ్, బీసీ సంఘాల జాక్ బాధ్యులు, నీలారపు నరేందర్ యాదవ్, మిట్టపల్లి లక్ష్మీనారాయణ, సంగినేని లకన్ ముదిరాజ్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**చింతపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని శనివారం విద్యార్థులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రలు పోషించి ఎంతో ఆకట్టుకున్నారు. కలెక్టర్ గా లక్షిత్, డీఈవోగా గ్రాస్పెల్ గ్రేసీ, ఎంఈఓ గా గణేష్, ప్రధానోపాధ్యాయుడిగా శ్రీరామ్,లు ఎంతో చక్కగా తమ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు శ్రీధర్, జగన్ శ్రీరేఖ ,గోపాలకృష్ణ, బుచ్చి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా 56వ హజ్రత్

## అబ్బాస్ దర్గా షరిప్ ఉర్సు ఉత్సవాలు

**చింతపల్లి ,ఫిబ్రవరి 22 ( నినాదం న్యూస్) :**



మండలంలోని పీకే మల్లెపల్లి లో ఉన్న శ్రీ హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలను శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా దర్గాను విద్యుత్ దీపాలతో ఎంతో సుందరంగా అలంకరించారు. దర్గా పక్కనే ఉన్న శ్రీగిరి మక్కా మహేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఎంతో అందంగా తీర్చిదిద్దారు. ఉరుసు ఉత్సవాలలో 75 అడుగుల మక్కా మదీనా నమూనాను విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేయడంతో భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. అశేష భక్తజన సందోహం మధ్య, మేళతళాలతో టపాకాయల శబ్దాల మధ్య,దర్గా ముత్తావలి సయ్యద్ చాంద్ పాషా ఎంతో భక్తితో విద్యుత్ దీపాల కాంతిలో ఎంతో సుందరంగా అలంకరించిన గుర్రపు రథముపై ఊరేగింపుగా విచ్చేసి శ్రీ హజ్రత్ అబ్బాస్ దర్గా వద్ద పవిత్ర గంధాన్ని సమర్పించారు. అనంతరం శ్రీగిరి మక్కా మహేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ముత్యాల పందిరి కింద శ్రీ మక్కా మహేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సదుపాయాలను సమకూర్చారు. సీఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య శాంతి భద్రతను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ రమేష్ రాజు, నిర్వాహకులు సయ్యద్ పాషా, యూసుఫ్ పాషా, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పునీత రాయప్ప బోధన

## పీఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఫిబ్రవరి 22(నినాదం ):** నర్సంపేట డివిజన్‌లోని చెన్నారావుపేట మండలం తిమ్మరహేన్ పహాడ్ గ్రామంలో పునీత రాయప్ప బోధన పీఠ గ్రామ పండుగ శనివారం జరిగింది. ఈ వేడుకల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మధవరెడ్డి ముఖ్య అతీధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పైన గ్రామ ప్రజల పైన మండల ప్రజల పైన ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాస్టర్ లు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఆలోచన చేయాలి.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి

- రేపు ఎల్లుండి క్షేత్ర స్థాయిలో ఓటరును కలవాలి
- ప్రజా పాలన వచ్చిన తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్టమో ముఖ్యమంత్రి చెప్తారు..
- నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధానత్య ఓటు వేసి గెలిపించండి
- పొన్నం ప్రభాకర్,రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి




**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో 27 వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారిని గెలిపించాలి.. ఇక్కడ మెజారిటీ ఎక్కువ తేవాలని అందరం కలిసి మా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం.24 వ తేదీ సాయంత్రం 4 గంటలకు కాలేజి గ్రౌండ్ లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రులుగా నేను శ్రీధర్ బాబు ఈసభలో పాల్గొంటాము..ప్రజా పాలన వచ్చిన తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్టమో ముఖ్యమంత్రి చెప్తారు..మేము 8 మంది ఎమ్మెల్యేలం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మా బాధ్యత గా తీసుకుపోతున్నాం..సిరిసిల్ల లో వాళ్ళు పెండింగ్ పెట్టిన బకాయిలు తీర్చడంతో పాటు అక్కడ వారికి ఉపాధి కల్పించాం.. మహిళా సంఘాలకు ఇచ్చే చీరల ఆర్డర్ ఇచ్చాం వారికి అండగా నిలబడ్డం.వేములవాడ లో ఆలయ అభివృద్ధి , నితన్నదాన సత్రం ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించారు.. శంకు స్థాపన చేశారు.. గత ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి ఇవ్వలేదు..మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్య రావణ కాష్టగా మారితే ఆ గ్రామ అల్లుడిని అని చెప్పుకునే ముఖ్యమంత్రి మీరు ఏం చేశారు..మా ప్రభుత్వం బాధితులకు 4600 ఇండ్లు సంక్షన్ చేసింది..శాతవాహన యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏర్పడింది.. కాలేజి అభివృద్ధి అనేక రకాలుగా కృషి చేశాం.. యూనివర్సిటీ కి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ రాబోతుంది చొప్పదండి నియోజకవర్గంలో కొండగట్టు ఆలయం ,నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి కాబోతుంది..హుస్నాబాద్ లో గౌరవెల్లి గండి పల్లె ప్రాజెక్ట్ పూర్తి కాబోతుంది..మానకొండూరు లో ఐటీ పార్టీ కవ్వంపల్లి ఆధ్వర్యంలో అభివృద్ధి ,హుజురాబాద్ నియోజకవర్గంలో ,కరీంనగర్ అభివృద్ధి పై ఐక్యంగా ముందుకు పోతున్నామన్నారు.జిల్లాకు సంబంధం లేని వ్యక్తులు మాట్లాడితే మేం చేస్తం అంటే మాట్లాడే పరిస్థితి లేదు.ఉత్తర తెలంగాణ లోనీ ప్రతి జిల్లాలో మేము 50 శాతం ఉన్నాం..

మొదటి ఓటు తో గెలవాలనే ప్రయత్నం కొనసాగిస్తున్నాం..రైతులు ,విద్యార్థుల పక్షాన అనేక రకాలుగా అందరం కలిసి శ్రమ పడుతున్నాం. ప్రభుత్వం పక్షాన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాలు,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , డైట్ ఛార్జీల పంపు ,టీచర్ల బదిలీలు ,ప్రమోషన్లు , 55 వేల ఉద్యోగాలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు 500 బోనస్,రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇలా ఎన్నో చేశాం..బండి సంజయ్ ఎంపీగా రెండు సార్లుఅధికారంలో ఉండి ఆరు ఏళ్లలో తెలంగాణ కి ఏం తెచ్చారో చెప్పాలన్నారు.ఏంఎల్ఏ లు కవ్వంపల్లి సత్యనారా యణ, మేడిపల్లి సత్యం, విప్ అది శ్రీనివాస్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి దివ్యౌషదం తాటికల్లు

- పకృతి సిద్దంగా లభ్యం
- కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం
- ఇంగ్లీష్ మందులు ఆరోగ్యానికి హానికరమే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణలో సురాపానకంగా బావించే తాటికల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లుతో అనేక లాభాలను డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ, బీర్‌లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హనికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు. ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట నాయకులు జక్కు రాకేష్, పూదరి సత్యనారాయణ, మండల రాజిరెడ్డి, మార్క రాము గౌడ్, లింగంపల్లి శ్రీనివాసరావు, జోడు శ్రీనివాస్, జాటోత్ రూపా నాయక్, వెలమ రెడ్డి అనిల్ రెడ్డి, అజ్మీర ధరమ్ సింగ్, మూడెత్తుల రవి, పంగ సంపత్, రామిళ్ళ కిరణ్ గౌడ కులస్తులు కార్యకర్తలు ఉన్నారు.

# ఎమ్మెల్సీగా సర్వోత్తం రెడ్డిని గెలిపించాలి



**నర్సంపేట ఫిబ్రవరి 22(నినాదం ):** నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ బలపరిచిన పులి సరోతం రెడ్డిని గెలిపించాలని మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణ పిలుపు నిచ్చారు. నల్గొండ -వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ప్రచారం నర్సంపేట లోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగింది.ఈ సందర్బంగా డీకే అరుణ మాట్లాడుతూ బీజేపీ బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి గారికి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని కోరారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 42 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో కీలక పాత్రపోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు నేడు ఈ దుస్తితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చివరకు కష్టాలు, కన్నీళ్లు, బాధలే మిగిలాయాన్నారు.స్వరాష్ట్రంలో ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యుటీ బిల్స్ కోసం ఎదురుచూస్తూన్న పరిస్థితి దాపురించిందన్నారు. చేతగాని కాంగ్రెస్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏ, జీపీఎఫ్, మెడికల్, గ్రాట్యుటీ సమస్యలు ఇంకా తీరలేదు. రిటైర్డ్ ఉద్యోగులకు అందాల్సిన బెనిఫిట్లకు కూడా దిక్కులేని దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చేసిందన్నారు . జీవో 317 మీద, పీఆర్సీ కోసం, డీఏలతో సహా బకాయిల విడుదల కోసం ప్రభుత్వం మీద పోరాటం చేసింది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని.. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం, వారి డిమాండ్లు నెరవేరడం కోసం లాఠీదెబ్బలు తిన్నది, జైళ్లకు వెళ్లింది బిజెపి కార్యకర్తలు అని గుర్తించుకోవాలన్నారు. కష్టాల్లో తోడుగా నిలిచిన బిజెపి తరఫున బరిలో నిలిచిన పులి సరోత్తం రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అరుణ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, కుసుమ సతీష్, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, కాలేజ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మ, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ బైరి మురళీకృష్ణ, నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయం



**చింతపల్లి, ఫిబ్రవరి 22 ( నినాదం న్యూస్) :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు దాదాపు ఖాయమని మండల బిజెపి నేతలు ధీమా వ్యక్తం చేశారు.మండలంలోని తీదేడు, గడియ గౌరారం, చింతపల్లి కురుమేడు, కుర్మపల్లి, తదితర గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చనమోని రాములు, మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ లు మాట్లాడుతూ సర్వోత్తమ్ రెడ్డి గెలుపును వివిధ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు కోరుకుంటున్నట్లు తెలిపారు. పులి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ ఓటర్లను వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు కుక్కుడపు రామకృష్ణ, ధరణి పతి రమణారావు, కుంభం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు మహేష్ గౌడ్, గొడుగు శ్రీనివాస్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కవలల దినోత్సవం

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**కోదాడ, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** పట్టణంలోని కట్ట సాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కవల పిల్లల అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చలిగంటి రామారావు, కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రపంచ కవల పిల్లల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. మార్చి రెండవ తారీకు కూడా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి 120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయబోతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట సాయి భవాని మెమోరియల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వరూప రాణి, జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, కవల పిల్లల తల్లిదండ్రులు రామారావు, సత్యనారాయణ చారి, అహమద్, చంద్రకాంత్ స్వామి, సురేష్, గోపవరపు మహేష్, చల్లా నటరాజ్, శరత్ కుమార్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికలు ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహించాలి

### -డిడబ్ల్యూ ఓ. కృష్ణవేణి



**చింతపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్) :** బాలికలు తమ ఆరోగ్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో కిశోర బాలికలకు శనివారం రుతుచక్రం, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికల నెలసరి సమయం, వ్యక్తిగత పరిశుభ్రత కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేశారు. ఆరోగ్యకరంగా ఉండడానికి పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు.బేటి బచావో బేటి పడావోలో భాగంగా గుడ్ యూనివర్స్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో తిరిగి వినియోగించే శానిటరీ నాప్కిన్స్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, వైద్యాధికారి శ్రీదేవి, సిడిపిఓ సక్కుభాయి, మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు రామావత్ లక్ష్మి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అస్రా, కేజీబీవీ ప్రత్యేక అధికారి వాసవి, సూపర్వైజర్లు పార్వతి, విజయలక్ష్మి, వివిధ పాఠశాలల బాలికలు పాల్గొన్నారు.


## మహాదేవపూర్ అడవుల్లోనే పులి సంచారం...!

- నాలుగు రోజుల క్రితం ఎద్దు పై దాడి
- భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 22, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ రేంజ్ పరిధిలోని అడవుల్లో గత 10రోజులుగా పులి సంచారంచేస్తుంది. గత నాలుగు రోజుల క్రితం పలుగుల అటవీ ప్రాంతంలో పలుగుల గ్రామానికి చెందిన ఓ రైతు ఎద్దు పై దాడి చేయగా అది మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా శనివారం తాజాగా నస్తూరి పల్లి అడవుల్లో పులి కనిపించిందని పుకార్లు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అటవీ గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అటు అటవీశాఖ అధికారులు సైతం విరామం లేకుండా పులి జాడ కోసం ట్రాకింగ్ కెమెరాలతో పాటు . పులి అడుగుజాడలను గుర్తిస్తున్నారు. అటవీశాఖ అధికారులు అడవుల్లోకి వెళ్ళవద్దని ఆయా గ్రామాల ప్రజలను హెచ్చరిస్తూ అప్రమత్తంగా ఉండాలనిసూచిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అటు ఆయా గ్రామాల ప్రజలను ఇటు అటవీశాఖ అధికారులను పులి నిద్ర లేకుండా చేస్తుండటం గమనార్హం.

## హజ్రత్ అబ్బాస్ దర్గాను సందర్శించిన బిఆర్ఎస్ నేత భిల్యా నాయక్



**చింతపల్లి , ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పి కె.మల్లేపల్లి గ్రామంలో ఉన్న శ్రీ హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భగవంతుని ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి చైర్మన్ కే.వి రమేష్, దర్గా ముత్తావలి చాంద్ పాషా,సయ్యద్ పాష,యుసుప్ పాష, షరీఫ్ , అభి , జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చండి

- సీఎంకు వినతిపత్రం

అందజేసిన నీలం మధు ముదిరాజ్



**జిన్నారం/పటాన్‌చెరు, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం జ్యోతిరావు పూలే భవన్ (ప్రజా భవన్)లో సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించి బీసీల అభ్యున్నతికై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో వినతి పత్రం అందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటివరకు తమ వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్ ను ఏర్పాటు చేసిన విషయం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు ముఖ్య నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నీలం మధు జనాభా దామాషా ప్రకారం బీసీ లోని అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం రిజర్వేషన్లు కల్పించే అంశం సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీ "డీ" నుంచి బీసీ "ఏ" లోకి చేర్చాలని సీఎం ని కోరారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తు దీర్ఘ కాల డిమాండ్లను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తున్నారని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలో రాజ్యాంగ అంశాలకు అనుగుణంగా బిల్లును ఆమోదించనున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడలేని లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ లో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మార్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు,బీసీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా వేడుకల్లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు మహాప్రయాగ్ రాజ్‌లో అక్కడ భగవంతున్ని ప్రార్థించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమం కోసం పాటుపడేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ ఆ దేవుడిని కోరుకున్నారు.

## జర్నలిస్టుల నిరసనలను జయప్రదం చేద్దాం..

- టీడబ్ల్యూజేఎఫ్ మల్కాజిగిరి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సత్య



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి22,(నినాదం న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న జరగనున్న కలెక్టరేట్ వద్ద ధర్నాను జర్నలిస్టులు జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ మల్కాజిగిరి నియోజక వర్గం కమిటీ ప్రధాన కార్యదర్శి సత్య కోరారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీమ్, చిన్న మధ్యతరగ పత్రికలకు గుర్తింపు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను గత దశాబ్ద కాలంగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు పెడుతున్న పాలకులు పెడచెవిన బెడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న భారీ ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు







**కొడంగల్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొడంగల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బాలలపరిరక్షణ విభాగం అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.బాల్యవసులోని బాలలందరూ బడిలో ఉండేవిధంగా, కూలీ పనులకు వెళ్ళరాదనే సంకేతాలు సూచించే విధంగా విద్యార్థులు చక్కటి చిత్రాలు గీసి తమలో దాగివున్న చిత్రకళా నైపుణ్యాలను చాటుకున్నారు. చిత్రలేఖనం పోటీలో పాఠశాలకు చెందిన6,7,8,9వ తరగతుల నుంచి మొత్తం 35గురు విద్యార్థులు పాల్గొన్నారు.చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న వారిలో మొదటి విజేతగా వి.క్రిష్ణ, రెండవ విజేతగా సి.వరుణ్, మూడవ విజేతగా, ఎం.ఆకాష్‌లు సాధించగా పాఠశాల ఉపాధ్యాయులు విజేతలకు సర్టిఫికెట్‌లు ప్రధానం చేసి విద్యార్థుల ను అభినందించారు. ఈకార్యక్రమంలో పరిశీలకులుగా హాజరైన మహమ్మద్ షఫీ, పాఠశాల ప్రిన్సిపాల్ కె.నగేష్, అదనపు ప్రిన్సిపాల్ ఎం.కాశప్ప పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..

- మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** మహేశ్వరం మండల్ అమీర్ పేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోల్కొండ రాములు అనారోగ్య కారణాలతో నిమ్స్ ఆసుపత్రి లో చేరగా వైద్య ఖర్చుల కొరకు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ద్వారా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ గారిని సంప్రదించగా కేఎల్ఆర్ గారు వెంటనే స్పందించి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ?.150,000 రూపాయల ఎల్ఓసీ భాదితుని కుటుంబ సభ్యునికి కేఎల్ఆర్ అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి పార్టీలకతీతంగా కేఎల్ఆర్ సేవకుడే నాయకుడు అనే నినాదంతో అదుకుంటున్నాడని ప్రజలు మేచ్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి,కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, శివ మరియు మండల కాంగ్రెస్ నాయుకులు పాల్గొన్నారు.

## ఘనంగా కూన అంతయ్య గౌడ్, శోభారాణి వివాహ వార్షికోత్సవం

- పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గ్రామంలో దశాబ్దాల క్రితం వెలిసిన చిత్తారమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్,శోభారాణి దంపతుల 54వ వివాహవార్షికోత్సవ వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, బంధుమిత్రుల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కెకెఎమ్ ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై దంపతులను గజమాలతో సహకరించి ఆ పుణ్యదంపతులకు 54వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, నర్సింహా, బాలరాజ్, విజయ్ కుమార్, మహేందర్, నర్సింగరావు, అశోక్, హరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ చంద్ర స్వామి రాజగోపుర ప్రతిష్ట



**అల్వాల్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం పాత అల్వాల్లో దేవాలయ రాజగోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం 23వ తారీకు ఆదివారం నుండి 26 ఫిబ్రవరి బుధవారం వరకు ఉంటుందని ఆలయ ట్రస్ట్ మరియు అర్చకులు తెలియపరిచారు చారిత్రాత్మకమైన సుమారు 400 సంవత్సరంల కిందట నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాల భాగంగా వైభవం చాటే విధంగా దేవాలయ మహా రాజ గోపురం నిర్మాణం చేయడం జరిగిందని ఆ రాజగోపాల ప్రతిష్టను కుంభ ప్రోక్షణమును శ్రీ దండి చిన్న రామానుజ జీయర్ స్వామి కరకమలంల చేత ప్రాణ ప్రతిష్ట కుంభ ప్రోక్షణ మహోత్సవము జరుగుతుందని అల్వాల్ భక్తులు ప్రజలందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు.

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్ వేడుకల్లో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని ఫుడ్ ఫెస్టివల్ లో ఆహార పదార్థాలను కొనుగోలు చేసి వాటి రుచులను ఆస్వాదించి ఆనందం వ్యక్తం చేశారు. ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు సందర్భంగా సమకూరిన మొత్తం ఆదాయంను పాఠశాల చిల్డ్రన్స్ వెల్ఫేర్ ఫండ్ ఖాతాలో జమ చేశారు. ఈ నిధులను అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థుల కోసం వినియోగిస్తామని పాఠశాల చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ విజయవంతం చేయుటకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా భావి వ్యవస్థాపకుల ను తయారుచేయడం, వారి సర్వతోముఖాభివృద్ధికి లో శ్రీ ఎస్ పి ఆర్ పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని ఛైర్మన్ సొంటి రెడ్డి పున్నా రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన ఆదాయాన్ని నూతనంగా ప్రారంభించిన చిల్డ్రన్ వెల్ఫేర్ ఫండ్ లో జమ చేసి ,దీని ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎంతో మంది చిన్నారులకు సహాయపడగలమని సందేశాన్ని ఇచ్చారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు






- వేడుకలకు హాజరైన మాజీ మంత్రులు, ఎమ్మెల్సీ, జాతీయ నేతలు, ముఖ్య నాయకులు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో శ్రీ సేవాలాల్ మహారాజు 286 వ జయంతి ఉత్సవాలు బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మాజీ మంత్రి మాజీ పార్లమెంట్ సభ్యులు రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవంగా కొలిచే సేవాలాల్ మహారాజు చరిత్ర ప్రతి వ్యక్తి జీవితంలో ఆచరణీయం అని వారు పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ జీవహింస చేయరాదని, మత్తు పానీయాలను మరిచిపోవాలి అంటూ పోరాటం చేసిన మహనీయుడని తెలిపారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వంలో బంజారా ప్రజలపై జరుగుతున్న అరాచకాలను ఎదిరిస్తూ బంజారా జాతిని చైతన్యం పరిచి వారందరిని ఏకతాటిపై సన్మార్గంలో నడిపిన గొప్ప సంఘసేవపరుడని సేవాలాల్ మహారాజు సేవలను కొనియాడారు. బంజారాలు హిందూ మతాన్ని పాటించాలని అన్యమత ప్రచారంలో పాల్గొనకుండా, అన్య మతాలను ఆచరించకుండా బంజారా జాతిని ఎల్లవేళలా కాపాడుతూ వచ్చారని అన్నారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 15వ తారీఖున సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈనాటి కార్యక్రమానికి మాజీ మంత్రులు రవీందర్ నాయక్, అమర్ సింగ్ తిలావత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను శ్రీనివాసరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ప్రగతి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సేవల సేన అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు రవి నాయక్, మాజీ కార్పొరేటర్లు కార్పొరేటర్లు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు బంజారా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించిన కొర్ర రాములు నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, కాంట్రాక్టర్ హర్య నాయక్, కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాయకులు అశోక్ నాయక్, గుడి పూజారి ఎస్పీ నాయక్ మహారాజ్, బంజారా దుర్గా దాస్ మహారాజ్, సేవ సంఘం కమిటీ సభ్యులు, బంజారా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** తలకొండపల్లి స్వేరో సర్కిల్‌లో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య శనివారం గురుకులాల ఐదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఉన్నాయని తెలుసుకొని స్వేరో సర్కిల్‌లో 67 మంది విద్యార్థులకు ఫ్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ అందించి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పి, విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని చెప్పారు. అలాగే గత ఆరు సంవత్సరాల నుంచి స్వేరో సర్కిల్ ను నడిపిస్తున్న, పెరుమండ్ల సురేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు విద్యతోనే సాధ్యమన్నారు. మంచి జ్ఞానం ఉన్నత స్థాయి చేరుకుంటే రాజకీయ నాయకులు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో సర్కిల్ కమాండర్ పెరుమండ్ల సురేష్, మాజీ 1 వ వార్డ్ నెంబర్ శ్రీను, ఇంద్రయ్య, యాదయ్య లింగం పాల్గొన్నారు.

# భారతదేశానికి ఆదర్శపురుషుడు సేవాలాల్ మహారాజ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)** బంజారా యూత్ అసోసియేషన్ గవర్నమెంట్ సిటీ కాలేజ్ ఆధ్వర్యంలో సిటీ కాలేజీలో 286 సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సైదాబాద్ ఏసిపి డి. వెంకన్న నాయక్ హాజరై విద్యార్థులు చెడుకు అలవాటు కాకుండా విద్యాను అభ్యసిస్తూ సమాజంలో ఒక మంచి పౌరుడిగా ఎదగాలని హితబోధన చేశారు. మోటివేషనల్ స్పీకర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాశీరాం, విద్యార్థులను ఉద్దేశించి తన అనుభవాన్ని విద్యార్థులుతో పంచుకున్నారు. తల్లితండ్రులు గర్వపడేలాగా విద్యార్థులు ఎదగాలని సాధకబాధకాలను పట్టించుకోకుండా చదువు ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం అని కాశీరాం ఉదాహరణలతో వివరించడం జరిగింది. తెలంగాణ గిరిజన ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రనాయక్, సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర బంజారా జాతి బాగోవాగాలపై ఉపన్యాసించడం. మాజీ మంత్రివర్యులు అమర్ సింగ్ తిలావత్ జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి చేసిన మేలును వివరించడం జరిగింది. కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ నాయక్ విద్యార్థులు చదవవలసిన సమయంలో చదువును దూరం పెట్టి ఇతర కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లయితే జీవితాంతం బాధపడే బతకవలసి ఉంటుందని రైట్ టైం లో రైట్ స్టడీ అనేది చాలా అవసరమని తర్వాత అది జీవితాంతం వెతికిన రాదని పేర్కొనడం జరిగింది. పాలిటెక్నిక్ లెక్చరర్ అసోసియేషన్ కార్యనిర్వాహకుడు శ్రీనివాస్ సేవాలాల్ సేవా చేసిన విధానాన్ని వివరించడం జరిగింది. బి జె వై ఎం మరియు సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ గారు ప్రతి విద్యార్థి సేవాలాల్ చేసిన సేవా విధానాన్ని బంజారా జాతి జాగ్రత్త కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నామని విద్యార్థులు సేవ మార్గంలో ప్రయాణించాలని వేడుకున్నారు. కార్యక్రమానికి మున్నూరు కాపు ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు డాక్టర్ బాల శ్రీనివాస్ బంజారాలకు మాకు ఉన్న అనుభవం చాలా గొప్పదని బంజారాలుగా నా మిత్రులు ఉండటం నా అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, డాక్టర్ సుజాత, డాక్టర్ రామారావు బంజారా యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జైపాల్ నాయక్ ముఖ్య సమన్వయకర్త వాయిస్ బంజారా టీవీ రవి నాయక్ ప్రవీణ్ విద్యార్థినీ నాయకులు జితేందర్ పూర్వ విద్యార్థులు రాజేష్ ప్రవీణ్ చిన్ని అందరూ వచ్చి భోగ్ వందర్ కార్యక్రమంలో పాల్గొని తమ యొక్క అనుభవాన్ని పంచుకున్నారు. జి సి జి టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు కే. భాస్కర్ విద్యార్థుల ఒక లక్ష్యంతో పని చేయాలని వివరించారు.


## ముదిరాజ్‌లను "బిసి-ఏ"లో చేర్చాలి

- కూర వెంకటయ్య



**కొడంగల్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ముదిరాజ్‌లను బిసి-ఏ లో చేర్చాలని రాష్ట్ర ముదిరాజ్ ల సంఘం నాయకుడు కూరవెంకటయ్య అన్నారు. శనివారం ఆయన ముదిరాజ్‌లతో కలిసి వెళ్లి పట్టణంలోని కడ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు బిసి-డిలో ఉండడం వల్ల విద్య, వైద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనకబడి పోయారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజ్ లను బిసి-డి నుంచి తొలగించి, బిసి-ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తలారి శేఖర్, రాజు,అమృతమ్మ, సావిత్రమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి అపురూపాలంకరణ



**అల్వాల్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిదేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయం లో కొలువై ఉన్న వైకుంఠ నివాసుడు, శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామివారికి అపురూప అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు. హిందూ సాంప్రదాయం అనగానే మొదట గుర్తుకొచ్చేటివి రెండు పసుపు, కుంకుమ లు. సైన్స్ టెక్నాలజీ పరంగా చూసినా కూడా ఈ రెండు ఎంతో ముఖ్యమైనవి. మన సాంప్రదాయంలో ఏ శుభకార్యమైన ప్రారంభించాలంటే ఈ రెండు ఉంటాయి. వీటిని మరోసారి గుర్తు చేస్తూ స్వామివారి గర్భాలయం మొత్తం పసుపు పూలతో, తన ఒంటిపై కుంకుమ పువ్వులను అలంకరించుకొని నేటి శనివారం భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సుధాకర్, శ్రీవారి సేవ భక్త బృందం, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల ప్రొఫెసర్లతో ప్రత్యేక ఉపన్యాసాలు

- మల్కాజిగిరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి22(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో విస్తృతోపన్యాసాల ఉరవడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల శనివారం జరిగింది. మల్కాజిగిరిలో హిందీ,బోటనీ, కెమిస్ట్రీ సబ్జెక్టులలో విద్యార్థులకు వివిధ యూనివర్శిటీల నుండి వచ్చిన ప్రొఫెసర్లు విస్తృతోపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు అదనపు జ్ఞాన సముపార్జనకు విస్తృతోపన్యాసం లాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా బండి రాజు తెలియజేసారు. హిందీ విభాగాధిపతి డా జి ఎన్ జగన్ ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ మరాత్వాడా యూనివర్శిటీ, ఔరంగాబాద్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ దత్తా సకోలే వ్యక్తిత్వ వికాస్ మే హిందీ భాషా యోగ్ దాన్ అన్న అంశం పై ఉపన్యసించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి అడవి రాజు ఆధ్వర్యంలో మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల, నాదర్ గుల్ నుండి విచ్చేసిన డాక్టర్ టి విష్ణు డ్రగ్ డిస్కవరీ అండ్ డిజైనింగ్ అనే అంశం పై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో డా జి స్వాతి కూడా పాల్గొన్నారు. బోటనీ విభాగాధిపతి డా లలిత ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇబ్రహీంపట్నం నుంచి విచ్చేసిన డా ఎ అర్చన జినోమిక్ అండ్ సిడిఎన్ ఎ లైబ్రరీస్ అన్న అంశంపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రాపర్టీ టెక్స్ చెల్లించి అభివృద్ధికి పాటుపడండి




**అల్వాల్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి మున్సిపల్ కార్యాలయం అల్వాల్ లో ప్రతి శనివారం ప్రాపర్టీ టాక్స్ పైన ఏమైనా ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో పరిష్కారం పొందవచ్చని అధికారులు తెలిపారు. మార్చి 2, 9 ,16 ,23, 30 తేదీలలో అనగా ప్రతి శనివారం అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలపై పరిష్కారం పొందవచ్చు అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సూపరిండెంట్ స్వామి, నారాయణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

### -కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికా రులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిషత్ ఆడిటోరియంలో శనివారం ప్రిసైడింగ్ అధికారులకు రెండో దఫా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ సీసీ కామెరా పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. కెమెరా పనితీరుని పిఓలు పరిశీలించాలని అన్నారు. పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అందించిన కరదీపిక లోని మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని, ఫారం 16, పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్స్ లాకింగ్, సీలింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా

### -సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** దేశ మొదటి విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఇతర నేతలు హాజరై అబుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశంలో అక్షరాస్యత శాతం పెంచి ఈ దేశాన్ని నాగరికత వైపు నడిపించిన మేధావి అబుల్ కలాం మైనారిటీ నేతకు అవకాశం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది, కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని వారిని చిన్నచూపు చూస్తూ పరోక్ష దాడులకు దిగుతున్నారని అన్నారు, అబుల్ కలాం ఆశయ సాధనకోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, నేహాల్ అహమ్మద్, ముస్తాక్ ,లాయికు ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కంరుద్దీన్ ,సలీమ్ ఉద్దీన్ ,కాజా ఖాన్ ,మహమ్మద్ చాంద్ ,షబానా మహమ్మద్ హనీఫ్, విక్టర్ ,కుర్రపోచయ్య ,అబ్దుల్ బారి, షహేన్షా, బషీరుద్దీన్, ఆరిఫ్ ఖాన్, వంగల విద్యాసాగర్, అజీమ్, ఇమామ్, అస్మత్ ,జమీల్ ఖాన్, కలీం, అక్బర్ ,మంద మహేష్, కుంభాల రాజకుమార్ ,వీర దేవేందర్ ,ముల్కల యోనా, నాగుల సతీష్, వనం రాము, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

### సుగుణకర్ రావు బిజెపి సీనియర్ నాయకులు



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్ ):** కరీంనగర్ జ్యోతి నగర్ లోని శ్రీ. గుజ్జుల రామకృష్ణారెడ్డి గారి స్వగృహంలో డాక్టర్. తక్కలపల్లి రాజేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ , ఎక్స్ ఎమ్మెల్యే, ఎక్స్ మేయర్‌లివరంగల్, రాష్ట్ర నాయకులు .కన్నెబోయిన రాజయ్య యాదవ్,వంగల సమిరెడ్డి కరీంనగర్ బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు గుజ్జుల రామకృష్ణారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు దుర్గం మారుతి తాడూరి బ్రహ్మం, గంటల రమణారెడ్డి, దుగ్యాల సత్యనారాయణ రావు ఇంకా ఇతర నాయకులతో సమావేశం అయినారు. ఈ సమావేశంలో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ చిన్నమలై అంజిరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంఛార్జిగా రుద్ర సంతోష్‌కుమార్

### -ఉత్తర్వులు జారీ చేసిన టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్ ):** 2023 అసెంబ్లీ ఎన్నికల సమ యంలో 31 ఎస్సి, ఎస్టీ అసెంబ్లీ ఇంచార్జిగా, అలాగే ఏఐసిసి వార్ రూమ్ ఇంచార్జిగా పనిచే సారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సెంట్రల్ వార్ రూమ్ కోచైర్మన్ గా పనిచేసారు.-అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కులగణన సర్వేకి కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, పార్టీకి - ప్రభుత్వానికి మధ్య వారధిగా ఏర్పాటు చేసిన “టిపిసిసి కనెక్ట్ సెంటర్” ను ఇంఛార్జిగా ఉంటూ, వేలాది మంది కార్యకర్తలతో నిత్యం అనుసంధానం చేస్తూ పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో “మిషన్ మ్యాన్” గా, అలాగే పార్టీ కోఆర్డినేషన్ లో పేరొందిన రుద్ర సంతోష్ కుమార్ కి ఈ బాధ్యతలు ఇవ్వడం శుభపరిణామం.అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**మల్యాల, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ఈనెల 27న జరిగే నాలుగు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మల్యాల మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మేక లక్ష్మణ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, దూస వెంకన్న, బట్టు విజయ్, జగదీశ్వర్ , తాళ్ల హరినాథ్, కటకం వినయ్, విశ్వనాథ్ ,భోగ ప్రసాద్ ,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీదే

- కేటీఆర్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- సీఎంతో బహిరంగ చర్చకు సిద్ధమని వెల్లడి
- 6 గ్యారంటీలు, 15 శాతం కమీషన్ పైనా చర్చిద్దామని వెల్లడి
- గ్రామాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో లెక్కలతో వివరిస్తానని స్పష్టీకరణ
- ఎస్ఎల్ బీసీ ఘటనపట్ల కేంద్ర మంత్రి సంజయ్ దిగ్భ్రాంతి




కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్ ) రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని, వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే...కేటీఆర్ కు పనీపాట లేదు. ప్రజలెవరూ దేఖడం లేదు. ఎమ్మెల్సీ అభ్యర్థులే దొరకక ఎన్నికల బరి నుండి పారిపోయినోడు. కాంగ్రెస్ కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే. అందుకే కాళేశ్వరంలో, ఫోన్ ట్యాపింగ్, బామ్మర్ధి ఫాంహౌజ్ లో డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా మిమ్ముల్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. అంటే నిజమైన కేఆర్ బ్రదర్స్ కేటీఆర్, రేవంత్ రెడ్డి మీరే. నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. నీది బిచ్చపు బతుకు. ఇంకా నీ అహంకారం పోలే. నీ బతుకంతా నా దగ్గర ఉంది. పర్సనల్ గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు. కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు. కేసీఆర్ అనేటోడు లేకపోతే నిన్ను రాళ్లతో కొడతారు. అమెరికాలో చిప్పలు కడిగినోడివి. తెలంగాణ ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడివి. అయ్యపేరు చెప్పి బతుకతలే. నేను సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన సామాన్య కార్యకర్తను నేను. మీ అయ్య ఉద్యమకారుడిగా చలామణి అవుతుంటే ఇక్కడ దోశలేసినట్లు ఫోజులిచ్చి సిరిసిల్లలో మహేందర్ రెడ్డికి దక్కాల్సిన టిక్కెట్ ను గుంజుకుని పోటీ చేసి నీ సొంత పార్టీ నాయకులనే మోసం చేసిన చరిత్ర నీది. నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్ పై కొట్లాడేది బీజేపీయే. అందుకే మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు. కాంగ్రెస్ కు మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. యూజ్ లెస్ ఫెలో... నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే రాళ్లతో కొడతరు. నీలెక్క పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నాం. డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే, వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపైన, 10 ఏళ్ల కేసీఆర్ పైన, మోదీ పాలనపై ఎవరేం చేశారో? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలి మరోవైపు ఎస్-ఎల్ బీసీ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటనపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన సాయం అందించాలని కోరారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు.

## పట్టభద్రుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, ప్రణవ్
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి
- నరేందర్ రెడ్డి గెలుపు సామాన్యుని గెలుపు




**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు సామాన్య మానవుని విజయమని,తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియాలో చేయడంలో బీజేపీ టాప్ లో ఉందని,విజయపథంలో ముందున్నం కాబట్టే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.పదేళ్ల బీజేపీ,బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని,2014 ఎన్నికల సమయంలో యాడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ మోడీ ప్రభుత్వం 11ఏళ్లలో 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు.అధికారంలోకి వచ్చిన యాడాదిలో 55,000 వేల ఉద్యోగాలు ఇచ్చామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదని,గతంలో ఉద్యోగుల జీతాల విషయంలో అవస్థలు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి తారీఖున జీతాలు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే,బీజేపి వాటిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని,బీజేపి పార్టీ తెలంగాణకు బడ్జెట్ లో అన్యాయం చేసిందనీ 8 మంది ఎంపీలు ఉన్నా బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని,బీజేపి,బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నాయని అన్నారు.ఫీజ్ రెంబర్స్మెంట్ ద్వారా అనేక మంది పట్టభద్రులుగా మారారని గుర్తు చేశారు.ట్యూషన్ చెప్పుకునే సాధారణ స్థాయి నుండి విద్యావేత్తగా ఎదిగిన నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వాలని,పట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా,శాసన మండలిలో బలంగా కొట్లాడతరని అన్నారు.ఎమ్మెల్సీ గా గెలిచిన జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ భవన్ నిర్మిస్తానని తెలిపారు.త్వరలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షయల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని అన్నారు.రానున్న మూడు నెలల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలపై అవగాహన ఉన్న వారికి అవకాశం ఇవ్వండి

- ప్రసన్న హరికృష్ణ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్ ):** సమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలిని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఉదయం ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో, పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో ములాకత్ అయ్యారు. పట్టణంలోని పలు విద్యాసంస్థలను సందర్శించారు.భోదన్ పట్టణంలో పలు విద్యాసంస్థలను సందర్శించి పట్టభద్రులను కలిసి ఓట్లును అభ్యర్థించారు. నిజామాబాద్‌లోని హోటల్‌లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడు. సమాజం పట్ల, పట్టభద్రుల సమస్యలపై ఎవరికి అవగాహన ఉన్నది. ఎవరికి స్పష్టత ఉన్నది అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయండి. మీరందరు గ్రాడ్యుయేట్స్ మీకు మీ సమస్యలు ఏమిటో తెలుసు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. గత 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రులకు సరైన న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల బరిలో నిలిచి మీ ముందుకు వచ్చాను. నిరుద్యోగుల సమస్యల పై స్పష్టత,అవగాహన ఉన్న వ్యక్తిగా, పది లక్షల మంది స్టూడెంట్స్‌తోఅనుబంధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాడానికి కృషి చేసేన వ్యక్తిగా నాకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వండి. విద్యావ్యవస్థలు బాగుపడాలంటే ప్రతి వ్యక్తిలో అ తపన ఉండాలి. ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి తమ ఆస్తులు కాపాడుకుంటు విద్యారంగాన్ని వ్యాపార రంగంగా, ఆదాయ వనరులుగా మార్చుకుంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు, పట్టభద్రులైన మీ అందరికి వాస్తవాలు తెలుసు, నిజాలను గ్రహించండి. నిరుద్యోగుల, ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలను ప్రశ్నిస్తు, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటా ఇస్తున్నాను. ప్రసన్న హరికృష్ణ ఇచ్చిన మాట మరిచే వ్యక్తి కాదు, మీ బిడ్డ మాట తప్పే వ్యక్తి అంతకంటే కాదు. మీలో ఒక్కడిగా, మీ అన్నగా, తమ్ముడిగా, మీ వాడిగా ఆదరించి ఆశీర్వదించండి. మీ సమస్యల పరిష్కారంలో అవకాశం కల్పించండి. ఈ సందర్భంగా పలు సంఘాలు, వాకర్స్ అసోసియేషన్స్, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, పట్టభద్రులు హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.ఈ కార్యక్రమంలో నిజామాబాద్, బోధన్ స్థానిక పట్టభద్రులు, విద్యార్థులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో ప్రతిపక్షాలు విష ప్రచారం

- ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకు కృషి
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్ ):** బీఆర్ఎస్ హయాంలో బకాయిపడ్డ ఫీజు రీయంబర్స్మెంట్ నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, డైట్ చార్జీలు పెంచా మన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షి మం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ నెల 27 జరిగే కరీంనగర్, మెదక్, నిజామా బాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్ట భద్రులను కోరారు. శనివారం మెదక్ , సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ శ్రేణులు పట్టబద్రులతో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండ సురేఖతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు తన గెలుపుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను వివరిస్తూ ప్రణాళికా బద్ధంగా ప్రచారం నిర్వహించాలని,నాయకులు, కార్యకర్తలు సమన్వయం తో కలిసికట్టుగా పనిచేయాలని సూచిం చారు. పట్టభద్రులు ఓటింగ్ విధానంపై వివరించాలని, మండలాల వారీగా పార్టీ శ్రేణులకు అవగాహణ సమావేశాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేసి తమ సత్తా చాటాలని కోరారు...పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యతఓటు వేసి గెలిపిస్తె , నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు తమ విద్యాసంస్థలు ద్వారా ఎందరో పేద విద్యార్థులకు చదువులు అందించా మని, రానున్న రోజుల్లో పేద విద్యార్థులకు రాయితీ కల్పిస్తానని హామీ ఇచ్చాడు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ఖండించా రు. దాదాపు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గిట్టని వాళ్ళు చేసే అసత్య ఆరోపణలు పట్టభద్రులు నమ్మొద్దని పేర్కొన్నారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్తకు పారిశ్రామికవేత్త కు పోటీ నడుస్తుందని నోట్ల కట్టలతో వస్తున్న పారిశ్రామికవేత్తకు పట్టభద్రులంతా ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, టీజీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌లో విజయవంతమైన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్




**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో శనివారం రోజున లీడ్ కరికులంలో భాగంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అలాగే ముందస్తు సైన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకి ముఖ్య అతిథిగా హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, లీడ్ స్టేట్ అకాడమిక్ డైరెక్టర్ దినేష్ రెడ్డి, లీడ్ అడ్వైజర్ ఐశ్వర్య లు హాజరయ్యారనీ పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలచే ప్రాజెక్టులు చేపించడం చాలా గొప్ప విషయమని, తాము చదువుతున్న కాలంలో మూస పద్ధతిలో నేర్చుకున్నామని కానీ ప్రస్తుతం విద్యార్థులందరూ సృజనాత్మకతతో నేర్చుకుంటున్నారని తెలిపారు. తదనంతరం లీడ్ స్టేట్ అకాడమీ డైరెక్టర్ దినేష్ రెడ్డి, స్లైడ్ ప్రజెంటేషన్ తో తల్లిదండ్రులకు వివరిస్తూ లీడ్ కరికులం అనేది దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న కరికులమని, ప్రస్తుత తరం విద్యార్థులకు తగ్గట్టుగా దీనిని ఏర్పాటు చేశామని, మార్కులే ప్రామాణికంగా కాకుండా విద్యార్థులు లర్నింగ్ బై డూయింగ్ మెథడ్ లో నేర్చుకుంటారని, దేశవ్యాప్తంగా 50 లక్షల మంది పిల్లలు ఈ కరికులంలో నేర్చుకుంటున్నారని, సీబీఎస్ఈ పాఠశాలలకు దీటుగా ఈ కరికులం ఏర్పాటు చేశామని తెలిపారు. తదనంతరం పాఠశాల కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులను ఇన్నోవేటివ్ గా తయారు చేయడానికి ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో ఈ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ని రెండుసార్లు నిర్వహిస్తామని, తమ పిల్లలకు సృజనాత్మకత అభివృద్ధి చెందడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో తాము ఎప్పుడు ముందుంటామని, లీడ్ కార్యక్రమంలో భాగంగా తమ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశామని, అలాగే పాఠశాలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన చార్టులు, మోడల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ఫౌండర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, అకాడమిక్ కోర్డినేటర్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో జమ్మికుంట నెంబర్ వన్‌గా నిలవాలి

### -మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచేందుకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శని వారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆస్తి పన్ను వసూళ్లలో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నామని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు.డిమాండ్ 315.38 లక్షలు, వసులు 270.07 లక్షలు , 85.63% ఈరోజు వరకు వసులు ఆయనవి. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వాణి, ప్రదీప్ పాల్గొన్నారు.

నినాదం అవని 10

# ప్యార్‌రా.. ప్యాజ్



- ఉల్లితో ఎంతో మేలు
- ఔషధ గుణాలు అధికం
- పోషకాలు పుష్కలం
- రోగాలు దూరం



'ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు' అనే సామెతలో వాస్తవం లేకపోలేదు. ఎందుకంటే ఎన్నో రకాల పోషకాలు, విటమిన్లు, ఔషధ గుణాలు, లవణాలున్న ఉల్లి శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. మిర్చి బండ్ల వద్ద 'తోడా ప్యాజ్? దో' అంటూ వేసుకునే ఉల్లి నోటికి ఇంపైన రుచిని అందిస్తుంది. తెలుగు రాష్ట్రాలలో ఉల్లిగడ్డ లేదా ఎర్రగడ్డగా పిలిచే ఉల్లిని తమిళంలో వెంగాయంగా, గుజరాత్?లో డుంగ్రీగా, మలయాళంలో సవాలాగా, మరాఠీలో కందగా, హిందీలో ప్యాజ్?గా పిలుస్తారు. ఉల్లి శాస్త్రీయనామం 'అల్లియూమ్ సిప' కాగా క్రీస్తు పూర్వం నుంచి దీనిని వంటకాల్లో వాడుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. మొదటి సారిగా మధ్య ఆసియాలో ఉల్లిని పండించినట్లు బోటానిస్ట్?లు కనుగొన్నారు. సాధారణంగా ఉల్లిని ముక్కలు చేసి వంటల్లో వినియోగిస్తాం. కేవలం రుచి, వాసన కోసమే కాకుండా ఆరోగ్యపరంగా ఉల్లి మేలు చేస్తుంది.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

**ఔషధ గుణాల ఉల్లి..!**

ఉల్లిలో అనేక ఔషధ గుణాలున్నాయి. అధిక పోషక విలువలు, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, తక్కువ కేలరీలు కలిగి ఉండే అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి విముక్తిని ప్రసాదిస్తుంది. కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్లు, కొవ్వు, పీచు పదార్థం, విటమిన్ సి, విటమిన్ ఏ, విటమిన్ ఈ, నియాసిన్, పైరిడాక్సిన్, రైబోఫ్లేవిన్, సోడియం, పొటాషియం, కాల్షియం, కాపర్, మెగ్నీషియం, మాంగనీస్, పాస్ఫరస్, జింక్‌లాంటి అనేక ఔషధ గుణాలు, పోషకాలు, విటమిన్లున్నాయి.

**ఉల్లితో కలిగే లాభాలు..!**

- ఉల్లిలో సల్ఫర్, పోటాషియం, సోడియం, ఫైబర్, విటమిన్ ఏ, బీ, సీ పుష్కలంగా దొరుకుతాయి.
- అత్యంత శక్తివంతమైన ల్వెర్సిటిన్, అల్లిసిన్ అనే పదార్థాలు క్యాన్సర్?ను నిరోధించటంలో దోహదపడతాయి.
- రోజూ ఆహారంలో ఏదో ఒక రూపంలో ఉల్లిని తీసుకుంటే ప్రమాదకరమైన జబ్బుల నుంచి దూరం కావచ్చు.
- ఇందులో ఉన్న ఫైటో కెమికల్స్ శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయి.
- క్రోమియం అనే మూలకం రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రిస్తుంది.
- ఉల్లిలో ఉండే ఫొలెట్ రసాయనం శరీరంలో డోపమిన్, సెరాటోనిన్, హెూమోసిస్లెన్, వంటి హార్మన్లను ఉత్తేజ పరుస్తుంది. తద్వారా రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుంది.
- చిన్న వయసులో మోకాళ్ళు, కీళ్ళ సంబంధిత వ్యాధుల నుంచి కాపాడుతుంది.
- రక్తంలో అవసరమైన కొవ్వు పదార్థాలను వేరు చేసి చెడు కొవ్వును బయటకు పంపుతుంది.
- జ్ఞాపక శక్తిని పెంపొందించడంతోపాటు బలమైన నాడీ వ్యవస్థ తయారయ్యేందుకు దోహదపడుతుంది.
- చర్మం కాలినపుడు, తేనెటీగలు, కందిరీగలు కుట్టినప్పుడు ఉల్లి రసాన్ని గాయాలపై రాస్తే త్వరగా నయమవుతుంది. పసుపు, ఉల్లి రాసాన్ని ముఖంపై అద్దితే మచ్చలు తొలగిపోతాయి. అందుకే ఈ మిశ్రమాన్ని అన్ని రకాల ఫేస్ క్రీముల్లో వాడుతుంటారు.
- శరీరంలో ఉన్న కణజాలం ఉపకరించి, జీర్ణ వ్యవస్థను మెరుగు పరచడంలో కీలకపాత్ర పోషిస్తుంది.
- తరిగిన ఉల్లిముక్కలు నుదుటిపై కొద్దిసేపు ఉంచితే జ్వరం తగ్గుముఖం పట్టడంతో పాటు చెవి, కన్ను, దంత సంబంధిత వ్యాధులు సైతం దూరమవుతాయి.
- రాత్రిపూట ప్రశాంతమైన నిద్రను ఉపక్రమించాలన్నా అవసరమే. ఇన్సోమ్నియా రాకుండా ఉల్లి ఉపయోగపడుతుంది.



**100 గ్రాముల ఉల్లిలో పోషకాలు..!**

కార్బోహైడ్రేట్స్ : 9.3 గ్రాములు
ప్రోటీన్లు : 10 గ్రాములు
కొవ్వు : 0.1 గ్రాము
పీచు పదార్థం : 17 గ్రాములు

**విటమిన్లు..!**

విటమిన్ 'సీ' : 7.4 మిల్లీ గ్రాములు
విటమిన్ 'ఏ' : 0.046 మిల్లీ గ్రాములు
విటమిన్ 'ఈ': 0.02 మిల్లీ గ్రాములు

**లవణాలు..!**

పొటాషియం: 146 మిల్లీ గ్రాములు
సోడియం : 4 మిల్లీ గ్రాములు
కాల్షియం : 28 మిల్లీ గ్రాములు
కాఫర్?: 0.038 మిల్లీ గ్రాములు
మెగ్నీషీయం: 10 మిల్లీ గ్రాములు
మాంగనీస్ : 0.129 మిల్లీ గ్రాములు
పాస్ఫరస్ : 28 మిల్లీ గ్రాములు
జింక్: 0. 17 మిల్లీ గ్రాములు



**రేటు పెరిగినా..!**

ఏ కూరలోనైనా ఉల్లి వేయకుంటే ఆ కూర టేస్ట్? రాదు. ఉల్లిగడ్డ వంటింట్లో కోయకుండానే కన్నీళ్లు పెట్టిస్తున్నా తినక తప్పదంటున్నారు మరి. అలాంటి అవసరమైన దీని రేటు అమాంతం పెరిగినా వంటింట్లో మాత్రం ఉల్లి ఉంటోంది. అన్ని కూరల్లో తానే అంటోంది. ఔషధగుణాలు, అధిక పోషకాలు కలిగి ఉన్న ఉల్లి రేటురోజు రోజుకు పైపైకి పోతున్నా కొని తినక తప్పదంటున్నారు ఉల్లి ప్రియులు.

## ఉల్లి తల్లి లాంటిది..!

**- డాక్టర్ పోరిక శ్రీకాంత్ నాయక్, ఎంఎస్ జనరల్ సర్జన్, జయశంకర్ భూపాలపల్లి**



'ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు' అన్న సామెతలో వాస్తవం. ఎన్నో రకాల పోషకాలు, విటమిన్లు, ఔషధగుణాలు, లవణాలున్న ఉల్లి శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉల్లి తింటే అనేక రోగాలు మటుమాయమవుతాయి. ఉల్లిగడ్డ రేటు పెరిగినా తినడం మాత్రం మానేయకూడదు.

నినాదం మార్కెట్

NINADAM MARKET

## సింపుల్ ట్రిక్స్‌తో తత్కాల్ టిక్కెట్స్ బుకింగ్..

### - ఆ ఒక్క విషయమే ముఖ్యం




భారతదేశంలో రైలు ప్రయాణం అనేది చౌకైన రవాణా సాధనంగా ఉంటుంది. అయితే రైలు ప్రయాణ సమయంలో టిక్కెట్ అనేది చాలా ఇబ్బందిగా మారుతుంది. చివరి నిమిషంలో ప్రయాణం అంటే చాలా మంది సతమతమవుతూ ఉంటారు. ఇలాంటి వారికి తత్కాల్ టిక్కెట్స్ ఓ పెద్ద ఉపశమనంగా ఉంటుంది. తత్కాల్ టిక్కెట్లు అనేవి అత్యవసర లేదా చివరి నిమిషంలో ప్రయాణాలకు అనువగా ఉంటాయి. అయితే అధిక డిమాండ్ కారణంగా ఈ టిక్కెట్స్ బుక్ చేయడానికి చాలా ఇబ్బందులు ఎదురవుతూ ఉంటాయి. ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ యాప్‌ను ఉపయోగించి ఆన్‌లైన్‌లో తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవడం నిజంగా కష్టం. అయితే కొన్ని సాధారణ టిప్స్ పాటిస్తే తత్కాల్ టిక్కెట్లను విజయవంతంగా బుక్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే తత్కాల్ బుకింగ్ విండోలు ఎప్పుడు తెరుస్తారో? కచ్చితమైన సమయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. నిర్దిష్ట సమయాల్లో ప్రయాణానికి ఒక రోజు ముందు తత్కాల్ బుకింగ్ విండో తెరుస్తారు. ఏసీ టిక్కెట్ల బుకింగ్ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. స్లీపర్ క్లాస్ టిక్కెట్లు ఉదయం 11 గంటల నుంచి అందుబాటులో ఉంటాయి. తత్కాల్ టిక్కెట్లను తక్కువ సమయంలో త్వరగా బుక్ చేసుకోవాలి. కాబట్టి తత్కాల్ బుకింగ్ కోసం హై-స్పీడ్ నెట్వర్క్ కనెక్టివిటీ అవసరం. బుకింగ్ విండో తెరవడానికి కనీసం అరగంట ముందు కొన్ని వివరాలను ఐఆర్‌సీటీసీ యాప్‌లో నమోదు చేయాలి. ఇలా చేస్తే సమయం ఆదా అవుతుంది. యాప్‌ను ఓపెన్ చేసి 'ఖాతా' లింక్ పై క్లిక్ చేయాలి. 'మై మాస్టర్' జాబితాను ఎంచుకుని, మాస్టర్ లిస్ట్ పై క్లిక్ చేసి ప్రయాణికుల పేరు, ఇతర వివరాలను జోడించండి. మీరు దీన్ని ముందుగానే చేస్తే, తత్కాల్ బుకింగ్ చేసేటప్పుడు ప్రయాణికుల పేర్లను సులభంగా ఎంచుకోవచ్చు. అయితే నాన్ ఏసీ టిక్కెట్లను బుక్ చేసుకునేటప్పుడు మాస్టర్ జాబితాను జోడించలేరు. ఈ జాబితాను ఏసీ కోచ్‌లో బుకింగ్ చేసుకునే సమయంలోనే అందుబాటులో ఉంటుంది. చెల్లింపులు ఆలస్యమైతే టిక్కెట్ బుక్ కాదు. కాబట్టి క్రెడిట్ లేదా డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు చేయడానికి సమయం పడుతుంది. నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించే సమయంలో మీకు సరైన సమయంలో ఓటీపీ అందకపోతే ఇబ్బందులు పడతారు. కాబట్టి ఐఆర్‌సీటీసీ ఈ-వాలెట్‌లో ముందుగానే సొమ్మును యాడ్ చేసి చెల్లింపులు చేస్తే టిక్కెట్ ఈజీగా బుక్ అవుతుంది. తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి ఐఆర్‌సీటీ యాప్‌లో ముందుగానే లాగిన్ అవ్వాల్సిన అవసరం లేదు. ఉదయం 11 గంటలకు ఒక నిమిషం ముందు లాగిన్ అయితే అన్ని ఖాతాలు స్వయంచాలకంగా లాగ్ అవుట్ అవుతాయి. కాబట్టి సరిగ్గా ఉదయం 11 గంటలకు లాగిన్ అవ్వడం మంచిది. లాగిన్ అయిన తర్వాత, టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి మీరు కనీసం రెండుసార్లు క్యాప్చా కోడ్స్ నమోదు చేయాలి. కాబట్టి క్యాప్చాను ఎంటర్ చేసే సమయంలో చాలా జాగ్రత్తగా నమోదు చేయాలి.

## స్టన్నింగ్ లుక్‌తో ఎలక్ట్రిక్ బుల్లెట్ బండి



భారతదేశంలో బైక్ ప్రియులకు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్ అంటే ప్రత్యేక క్రేజ్. తెలుగు వారికి బుల్లెట్ బండిగా పరిచయం ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్‌తో అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ముఖ్యంగా మార్కెట్‌లో పెరుగుతున్న పోటీకు అనుగుణంగా కొత్త మోడల్స్‌ను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ మరో సూపర్ బైక్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ గతేడాది ఈఐసీఎంఏలో తన సరికొత్త ఎలక్ట్రిక్ సబ్-బ్రాండ్ 'ఫ్లయింగ్ ఫ్లీ' ను ప్రకటించింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ తన తొలి ఆఫర్ అయిన సీ6 ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్‌ను ప్రదర్శించింది. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 మార్కెట్లోకి మార్చి 2026 నాటికి రానుం దని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి.గోవిందరాజన్ క్యూ3 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఫలితాలన ప్రకటిస్తూ ఫ్లయింగ్ ఫ్లీ సీ6 గురించి వివరాలను పేర్కొంది. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 గురించి గోవిందరా జన్ మాట్లాడుతూ 2026 మొదటి త్రైమాసికం నాటికి ఇది మార్కెట్‌లోకి వచ్చే సమయం అవుతుందని స్పష్టం చేశారు. ఫ్లయింగ్ ఫ్లీ బ్రాండ్ అనేది రాయల్ ఎన్‌ఫీల్డ్ మొట్టమొదటి ఉప-బ్రాండ్ ఆర్‌ఈ కంటే భిన్నమైన గుర్తింపును అందిస్తుం దని ఆ కంపెనీ ప్రతినిధులు వివరిస్తున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ తన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన ఆకాంక్షల కోసం ఒక సరికొత్త విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీనిని భారతదేశంలో తమిళనాడులోని వల్లం వడగల్‌లోని బ్రాండ్‌కు సంబంధించిన తయారీ కేంద్రంలో నిర్మించనున్నారు. మరిన్ని వివరాలను వెల్లడిస్తూ బి.గోవిందరాజన్ కొత్త ఎలక్ట్రిక్ వాహన ప్లాంట్‌లో బ్రాండ్ సంవత్సరానికి 1.5 లక్షల యూనిట్లను లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 అనేది పూర్తిగా కొత్త ఆధునిక అండర్‌పిన్నింగ్‌లతో కూడిన ఆర్‌ఈకు సంబంధించిన సాంప్రదాయ లైన్‌లతో కూడిన ఎలక్ట్రిక్ సిటీ బైక్ అని వివరించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సీ6 ధరను ప్రస్తావించనప్పటికీ ఈ బైక్ దాదాపు రూ.2.5 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇది ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను ప్రీమియం ఎండ్‌లో ఉంచుతుందని పేర్కొంటున్నారు.

## ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు గుడ్‌న్యూస్..




ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత వినియోగదారులు డిజిటల్ వాలెట్ నుండి డబ్బును సులభంగా బదిలీ చేయగలరు. దీని ప్రాసెసింగ్‌లో తక్కువ సమయం పడుతుంది. చందాదారులకు మెరుగైన సౌకర్యం లభిస్తుంది. దీని వలన బ్యాంకింగ్ వివరాలు, ధృవీకరణకు సంబంధించిన ఇబ్బంది కూడా తప్పుతుంది.. దేశంలోని అన్ని రంగాలలో పనిచేస్తున్న లక్షలాది మందికి శుభవార్త వచ్చింది. చందాదారులు ఇకపై తమ ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవడానికి పెద్దగా శ్రమించాల్సిన అవసరం లేదు. వారు ద్వారా డబ్బును ఉపసంహరించుకోవచ్చు. పీఎం చందాదారుల క్లెయిమ్‌లను యూపీఐ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రాసెస్ చేయగలిగేలా ఒక వ్యవస్థను రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. ఈ కొత్త వ్యవస్థ రాబోయే 3 నెలల్లో ప్రారంభం కావచ్చు. లావాదేవీ, క్లెయిమ్ ప్రక్రియను మెరుగుపరచడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**మీరు యూపీఐ ద్వారా డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు:**

యూపీఐ ద్వారా పీఎం నుండి డబ్బును ఉపసంహరించుకునే సౌకర్యంతో నిధుల బదిలీ త్వరగా, సులభంగా జరుగుతుంది. దీని కోసం ప్లాట్‌ఫామ్‌లలో ఈ కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే తమ పీఎంను ఉపసంహరించుకోవాలనుకునే ఉద్యోగులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**మీరు సులభంగా డబ్బు బదిలీ చేయవచ్చు:**

ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత వినియోగదారులు డిజిటల్ వాలెట్ నుండి డబ్బును సులభంగా బదిలీ చేయగలరు. దీని ప్రాసెసింగ్‌లో తక్కువ సమయం పడుతుంది. చందాదారులకు మెరుగైన సౌకర్యం లభిస్తుంది. దీని వలన బ్యాంకింగ్ వివరాలు, ధృవీకరణకు సంబంధించిన ఇబ్బంది కూడా తప్పుతుంది. ఈపీఎఫ్‌వో?చందాదారులు %చీజుఖీ% లేదా %=+ూ% కోసం వేచి ఉండకుండా డిజిటల్ చెల్లింపు యాప్ నుండి నేరుగా డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. ఆర్బీఐ, కార్మిక మంత్రిత్వ శాఖ, బ్యాంకులు త్వరలో ఈ సౌకర్యాన్ని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాయి.

## వ్యాపారస్తులకు కేంద్రం గుడ్‌న్యూస్..

### - రూ.5 లక్షల పరిమితితో క్రెడిట్ కార్డులు



ఇటీవల కాలంలో యువత ఆలోచనా విధానం మారుతుంది. ముఖ్యంగా ఉద్యోగం చేసే విషయంలో యువత తీరు విభిన్నంగా ఉంటుంది. ఒకరి కింద పని చేసే కంటే ఒకరికి పని ఇచ్చేలా వ్యాపార రంగం వైపు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో చిన్న వ్యాపారస్తులకు ఊరటనిచ్చేలా కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. 2025 కేంద్ర బడ్జెట్‌లో హామీ ఇచ్చినట్లుగా చిన్న తరహా వ్యాపారస్తులకు పెట్టుబడి సమస్య నుంచి రక్షణ కల్పించేలా ఏప్రిల్ నుంచి రూ. 5 లక్షల పరిమితితో క్రెడిట్ కార్డులను అందించేందుకు కేంద్ర కీలక చర్యలను తీసుకుంది. ఈ సౌకర్యం రాబోయే కొన్ని సంవత్సరాలలో మైక్రో-ఎంట్రప్యూనర్స్‌కు అదనంగా రూ. 30,000 కోట్ల నిధులను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యాపార విస్తరణ కోసం ఇతర రుణ ఎంపికలకు అనుబంధంగా ఈ స్కీమ్ ఉండనుంది. అయితే ఈ పథకం ద్వారా లబ్ధి పొందడానికి, క్రెడిట్ కార్డు పొందడానికి వ్యాపారుస్తులు ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రూ. 5 లక్షల పరిమితితో ఈ క్రెడిట్ కార్డును పొందడానికి వ్యాపారులకు ఉండాల్సిన అర్హత ప్రమాణాలను తెలుసుకుందాం. రూ. 5 లక్షల పరిమితి కలిగిన క్రెడిట్ కార్డు దుకాణాలను నిర్వహించే, కుటీర పరిశ్రమల యజమానులకు అందుబాటులో ఉంటుంది. అయితే యజమానులకు వారి యూపీఐ లావాదేవీలు, బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, వ్యాపార పరిస్థితుల అంచనా తర్వాత క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తారు. ఈ కార్డుకు ఒక సంవత్సరం చెల్లుబాటు వ్యవధి ఉంటుంది. రూ. 10 లక్షల నుంచి రూ.25 లక్షల మధ్య వార్షిక టర్నోవర్ ఉన్నవారు మాత్రమే ప్రభుత్వ మైక్రో-క్రెడిట్ కార్డుకు అర్హులు.

**నమోదు చేసుకోవడం ఇలా..** ప్రభుత్వం జారీ చేసిన ఈ క్రెడిట్ కార్డును పొందడానికి దేశవ్యాప్తంగా ఉన్న చిన్నతరహా వ్యాపారవేత్తలు ఉద్యమం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. అనంతరం వారు ఎంఎస్ఎంఈ క్రెడిట్ కార్డును పొందవచ్చు.అఫిషియల్ ఉద్యమం పోర్టల్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

**అక్కడ 'క్విక్ లింక్స్' పై క్లిక్ చేయాలి.**

**అనంతరం 'ఉద్యమం రిజిస్ట్రేషన్' ఎంచుకోవాలి.**

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి తదుపరి సూచనలను అనుసరించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్‌లో ముఖ్యంగా చిన్న వ్యాపార యజమానులకు రూ. 5 లక్షల పరిమితితో క్రెడిట్ కార్డుల సదుపాయం కల్పించింది. అలాగే ఈ బడ్జెట్‌లో రైతులు, మధ్యతరగతికి ప్రజలకు అనేక రాయితీలను అందుబాటులో ఉంచింది.

# పారిశుద్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహించద్దు

## -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్..



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** పారిశుద్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ని యాజ్ సిబ్బందిని హెచ్చరించారు. శనివారం సు ల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శాస్త్రినగర్ 11 వ వార్డులో మంచినీటి ట్యాంకు ను, వీధుల్లో తిరు గుతూ పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వాటర్ ట్యాం క్ ను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరచాలని,విధుల లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించా రు. అలాగే శాస్త్రి నగర్ పురవీధుల్లో తిరు గు తూ పారిశుద్ధ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చ ర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కమిషన ర్ వెంట నీటి సరఫరా సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది రాజు తదితరులు పాల్గొ న్నారు.

# విచారణ పేరుతో డీలర్ వద్ద రూ. 50 వేల డిమాండ్

- భూమ్ నగర్‌లోని షాప్ నం 8 డీలర్ రాధిక కలెక్టర్‌కు ఫిర్యాదు
- లంచం అడిగిన అధికారిని సస్పెండ్ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భూం నగర్ కాలనీలో చౌక ధరల దుకాణంలో ఈ నెల 2వ తేదిన అవక తవకలు జరుగు తున్నాయని కొందరు పౌర సరఫరాల అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆలస్యంగా చేరుకున్న అధికారి ఆ దుకాణం షాపు డీలర్ యజమాని రాధికను రూ.50 వేలు ఇస్తే మీ డీలర్ షాప్ భద్రంగా ఉంటుందని,లేకుంటే మీ షాప్ డీలర్ రద్దు అవుతుందని బెదిరించాడు. దీంతో షాప్ డీలర్ రాధిక చేసేది ఏమీ లేక ఈ నెల 5వ తేదిన కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రాథమిక విచారణ చేపట్టిన కలెక్టర్ పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో

# పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



మంథని ఫిబ్రవరి 22( నినాదం న్యూస్) పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మంథని పోచమ్మ వాడలో శివ నాగేంద్ర దేవాలయ ప్రాంగణంలో ఉత్తర బోయలింగం జీర్ణోదారణ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంథని మండలంలోని మైదుపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవం, రచ్చ పల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ధ్వజ శిఖర యంత్ర స్థిర ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమములో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు శాలువాతో ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేశారు.

# ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి

- పట్టబద్దుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి ని గెలిపించండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజయ రమణారావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జి ల్లాల పట్టపదుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేం దర్ రెడ్డి కి మద్దతుగా శనివారం సుల్తానాబాద్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగు లకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సం క్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రా నున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను రేవంత్ సర్కార్ సి ద్ధం చేస్తుందన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆ ల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్ర చారం నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మార్కెట్ క మిటీ చైర్మన్ సాయిరి మహేందర్, చిలుక సతీష్, దున్నపోతుల రాజయ్య, ఊట్ల రమ, బిరుదు కృ ష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్ అమీర్ శెట్టి తిరుపతి తదితరులున్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 22 (నినాదం):** జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన దొడ్ల లచ్చయ్య తండ్రి రాజయ్య వ,58సం,రాలు అను అతను తేదీ 21 నాడు ఉదయం అందాల 9 గంటల సమయంలో కుమ్మరి కుంట గ్రామ శివారులోని తన మక్క పెరడికి నీళ్లు పారించడానికి వెళ్లగా,అక్కడ బావిలో నుండి పైకి వచ్చే పైపు బావి లోపలికి జారినదని దాన్ని సరి చేయడానికి బావిలోకి దిగి అట్టి పైపులు సరి చేయుచుండగా ప్రమాదవశాత్తు జరిగింది.నీట మునిగి నీళ్లలో ఉన్న మొట్లు మరియు పొరక తట్టుకొని పైకి రాలేక అట్టి బావి లోని నీళ్లలో మునిగి చనిపోయినాడు అని మృతుడి యొక్క భార్య అయిన దొడ్ల కనకమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సిహెచ్ సనత్ కుమార్ తెలిపారు.

# బీజేపీతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

## -ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య



**మంచిర్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుల పీఆర్సీ, సీపీఎస్ రద్దు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ డీఏ, 317 జీవో రద్దు వంటి ఎన్నో సమస్యలతో టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చి.. అధికారం లోకి వచ్చాక గాలికొదిలేసిందని ఆరోపించారు. గతంలో టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారంత ప్రభుత్వానికి తొత్తులుగా మారి సమస్యలను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి,పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని,డబ్బు, మద్యం,ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని,క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,అక్కడ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని, జిల్లాలో పోలింగ్ సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు.ఫిబ్రవరి 27న అన్ని పోలింగ్ కేంద్రా లలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని,ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరా లను ప్రకటించాలని తెలిపారు.పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, ఏసిపి కృష్ణ,సీఐ ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి తహసిల్దార్ పాల్గొన్నారు.

# గాయత్రిలో యుకెజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే



**పెద్దపల్లి,ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శనివారం యుకెజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,రజనీ దేవి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు మరియు పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో ఈ ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఎందుకంటే వారి ఉజ్వల భవిష్యత్ కి పునాది ఇక్కడే నిర్మితమవుతుందని,ఈ మూడు సంవత్సరాలు నర్సరీ, ఎల్ కె జి.యు.కె.జి,తరగతుల్లోనే వారికి ముందు తరగతులకు అవసరమైన ప్రాథమిక జ్ఞానం లభిస్తుందన్నారు. అలాంటి ప్రత్యేకత కలిగిన ఈ యుకెజి ని పూర్తి చేసుకొని వచ్చే సంవత్సరం ప్రైమరీ విద్య లోకి ప్రవేశించడం అనేది వారికి ఒక మధురానుభూతిని కలిగిస్తూ,ఒక గొప్ప జ్ఞాపకంగా మిగిలిపోవాలనే ఆలోచనతో ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు యుకెజి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన ఉపాధ్యాయినీలను అభినందించారు.తమ చిన్నారి యుకెజి విద్యార్థులకు ఒక తీయని జ్ఞాపకంగా మిగిలేలా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని పోషకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, పిఇటి స్రవంతి,ఉపాధ్యాయినీలు సౌమిని,రాజమణి,ఆఫ్రీన్,రమ్య, విద్యార్థినీ విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సిబ్బంది మిషన్ భగీరథ ట్యాప్‌లను వినియోగించుకోవాలి



**పెద్దపల్లి, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** మిషన్ భగీరథ ద్వారా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన త్రాగునీటి వాటర్ ట్యాప్ లను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత కలెక్టరేట్ లో త్రాగునీటి వాటర్ ట్యాప్ లను ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఒక యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ఏర్పాటు చేసి,మిషన్ భగీరథ బల్క్ నీటి సరఫరాకు అనుసంధానం చేశామని, కలెక్టరేట్ లోని ప్రతి ఫ్లోర్ లో రెండు వాటర్ ట్యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు.యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ద్వారా మిషన్ భగీరథ బల్క్ నీరు శుద్ధి చేసి ట్యాప్ లో స్వచ్ఛమైన జలం మనకు వస్తుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అన్ని శాఖలు అధికారులు,సిబ్బంది త్రాగు నీటి ట్యాప్ లను వినియోగించుకోవాలని,ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుంచి త్రాగునీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్,ఏ.ఓ.శ్రీనివాస్,అందరూ జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం


- గత ప్రభుత్వ అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం
- అయినా అభివృద్ధిలో రాజీలేదు



**మంథని ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ఉద్యోగ ఉపాధి కల్పన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని, రామగిరి మండలాలలో గ్రాడ్యుయేట్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన ఏడాది కాలం లోనే అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాం అన్నారు. సగటున ప్రతి నెల 5 వేల మందికి అంటే దాదాపు 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. అంతే కాకుండా మెగా డీఎస్సీ నిర్వహించి 10 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత 10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిందన్నారు. వారు చేసిన ఏడు లక్షల కోట్లకు వడ్డీలు చెల్లించడమే మా ప్రభుత్వానికి పెద్ద టాస్క్ గా మారిందన్నారు. అయినప్పటికీ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడడం లేదన్నారు. సింగరేణి సంస్థ ద్వారా నూతన ఉద్యోగాలు కల్పించాం అని ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం జాబ్ క్యాలెండర్ ను డిక్లేర్ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయంలో 317 జీవో ఏర్పాటు చేస్తే చాలా ఇబ్బందులు జరిగాయని, జీవో వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశ్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ను సవరించిందన్నారు. అంతేకాకుండా నిరుద్యోగులకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూ కూడా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే 23 వేల కోట్ల రూపాయలతో రైతు ఋణమాఫీ తో పాటు రైతులకు బోనస్, రైతు భరోసా ఇస్తున్నామని అన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం పై శ్రద్ధ పెడుతూ లాభాల బోనస్ ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామన్ మెనూ డైట్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

- స్థానిక సంస్థల అదనకు కలెక్టర్ జే. అరుణ శ్రీ



**మంథని ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కామన్ మెనూ డైట్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంథని మండలం కూచి రాజు పల్లి గ్రామంలోని బాలికల మైనారిటీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను ఆమె తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆమె మాట్లాడుతూ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెనూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి , భాగ్య లక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** నస్పూర్ లో విద్యుత్ లైన్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు నస్పూర్ మున్సిపాలిటీ ఏరియాలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

# ఆఖరి మజిలికి ముక్తి ఆశ్రమ్

## -పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్

## -బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



**మంథని ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణానికి చెందిన ఇజ్జగిరి కిష్టయ్య లో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కిష్టయ్య మరణించగ అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమాలు చేసుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.


# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి

## -2 వార్డులో ప్రచారం నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపిం చాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల ల క్ష్మి రాజమల్లు రెండో వార్డులు ప్రచారం నిర్వహిం చారు. ఎమ్మెల్సీఎన్నికలను పురస్కరించుకొని పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారా వు ఆదేశాల మేరకు అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి కి మద్దతుగా సుల్తానాబాద్ పట్టణం లోని 2 వ వార్డ్ లో ప్రచారం నిర్వహిస్తూ, ఓటర్లను ఎమ్మె ల్సీగా నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సాదుల కరుణాకర్, గాజుల హరీష్, శ్రావణ్, అజయ్, బన్నీ, మని జపతి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని టౌన్ ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్ )** మంథని పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు ఎండి సిరాజ్ హుస్సేన్, శక్తి స్వరూప్ ,సాత్విక్ లను శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఐటి ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్న సందర్భంగా మంత్రి అభినందించి, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ జాఫర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కామన్ మెన్‌తో బిజినెస్‌మెనులు పోటీ

- సమాజ సేవను గుర్తించండి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




కరీంనగర్, ఫిబ్రవరి22 (నినాదం న్యూస్) : కామన్ మెన్ తో బిజినెస్‌మెన్లు పోటీలో ఉన్నారని, సంఘసంస్కర్తగా సమాజ సేవను గుర్తించండి అని స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న తనను ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కోరారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ ట్రస్మా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టపద్రుడా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా ట్రస్మా సంఘంలో తన వంతు విధులు నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలను పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరిగింది. విపత్కర పరిస్థితులలో ఉన్న ప్రైవేట్ విద్యారంగంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఆపత్కార భృతి మూడు నెలలు రాష్ట్ర మొత్తంలో రెండున్నర లక్షల ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యాన్ని చొప్పున అందజేయడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా 2000 మంది విద్యార్థులకు జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీలలో ఫ్లీజ్ రాయికి ఉచితంగా అడ్మిషన్లను ఇప్పించాను. కలమడుగు పాఠశాలను దత్తత తీసుకొని గత పది సంవత్సరాలుగా ప్రతి విద్యార్థినికి ఉచితంగా రాత పుస్తకాలు అందించాను అదే విధంగా పాఠశాలకు త్రాగునీటి సదుపాయం కోసం ఆరో ప్లాంట్లను ఇప్పించాను. 3000 మందికి పైగా విద్యార్థులకు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలను గుర్తించడం జరిగింది. విద్య హక్కు చట్టం ప్రకారం 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా కృషి చేస్తాను. మోడల్ స్కూల్ టీచర్స్ కి 010 ద్వారా వేతనాలు అందజేసి కారుణ్య నియామకాలు చేపట్టేలా కృషి చేస్తానన్నారు.గురుకుల టీచర్స్ కి మినిమం టైం స్కేల్ వర్తింపజేస్తూ, 12 నెలల వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి,ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం, ఉద్యోగ భద్రత కల్పించి వారికి సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి,కేజీబీ ఉపాధ్యాయులకు ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేస్తూ సర్వీస్, రెగ్యులరైజ్ చేసేలా కృషి చేస్తానని తెలిపారు. తీసుకువస్తానన్నారు. 41 సి.ఆర్.సి.సి చట్టంలో సవరణ చేసేందుకు కృషి చేస్తాను. జూనియర్ లాయర్స్ కి స్టిఫండ్ వచ్చేలా ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి జయ సింహా గౌడ్, జిల్లా అధ్యక్షులు నిత్యానందం, ప్రధాన కార్యదర్శి అరుణ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నరసింహారావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, నారా గౌడ్, పాఠశాల శ్రీనివాస్, నగేష్, పృధ్వి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా బీజేపీతోనే సాధ్యం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు ఆలోచించి ఓటెయ్యాలి
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి




నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి22 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండలిలో ప్రశ్నించే సత్తా కేవలం బీ జే పీ కి మాత్రమే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడారు.... గత ఎన్నికల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. శాసనమండలిలో ప్రతిపక్ష హోదా లేకుండా మండలి ప్రాధాన్యతను తగ్గిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను నొక్కేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.ప్రస్తుతం మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసి తెలంగాణ అభివృద్ధి దిశగా సాగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ జే పీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 400 రోజులైనా అమలు కావడం లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సబ్బండ వర్గాలు అసంతృప్తితో ఉన్నాయని ఆయన అన్నారు. బిజెపితోనే తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నారని ఎన్నికలలో ఇచ్చిన ఎన్ని హామీలు అమలు చేశారని మీతో ఎందుకు చర్చకు రావాలని అన్నారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పటినుండి నిజామాబాద్ జిల్లాకి పసుపు బోర్డు డిమాండ్ ఉందని ప్రస్తుతం నరేంద్ర మోదీ,ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితోనే, పసుపు రైతులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డు కల సాకారం అయ్యిందన్నారు. రానున్న రోజులలో పసుపు బోర్డు ద్వారా రైతులకు మేలు జరిగే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా కులగణనకు బిజెపి వ్యతిరేకం కాదని బీసీ సామాజిక వర్గాలను అన్యాయం చేసే విధంగా ముస్లిం లను బిసిలలో చేర్చడం వ్యతిరేకిస్తున్నామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి ముందడుగు వేస్తుందని అందుకోసమే రాష్ట్ర నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకు పరిమితమైందని ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రాలలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మేధావులు నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉద్యమకారులు, విద్యావంతులు ఏకమై బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్త, నిర్మల్ ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాయత్నం.. కాపాడే ప్రయత్నం !

- చెన్నూరులో భూ కబ్జాకోరుల బరితెగింపు
- కబ్జాకోసం రెవెన్యూ బోర్డును సైతం తొలగించిన వైనం

చెన్నూరు, ఫిబ్రవరి 22 (నినాదం): ప్రభుత్వ భూమిని కాపాడటం రెవెన్యూ అధికారులకు ప్రవసనంగా మారింది.ఓసారి పరుగెట్టించినా భూ కబ్జాకోరులు సదరు భూమిని మాత్రం వదకటంలేదు.ఇది ప్రభుత్వ భూమని తగిలించిన రెవెన్యూ బోర్డును సైతం అక్రమార్కులు రాత్రికి రాత్రే తొలగించిన ఘటన చెన్నూరులో జరిగింది.

**వివరాలిలా ఉన్నాయి..**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణం గెర్రె కాలనీ 863 సర్వే నంబర్ లోగల ప్రభుత్వ భూమికి గుర్తుతెలియని అక్రమార్కులు ఎసరు పెట్టారు.సదరు భూమిని గత రెవెన్యూ అధికారులు స్థానిక పాత్రికేయులకు కేటాయిస్తున్నట్టుగా ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు.కాగా వారం రోజుల క్రితం కొందరు అక్రమార్కులు ఆ భూమికి హద్దులు వేసే ప్రయత్నం చేయగా పాత్రికేయుల పిర్యాదుతో రెవెన్యూ అధికారులు రంగ ప్రవేశం చేసారు. దీంతో అక్రమార్కులు అక్కడి నుండి ఉడాయించారు. ఈక్రమంలో రెవిన్యూ సిబ్బంది గత మూడు రోజుల క్రితం ఆ స్థలంలో ఇది ప్రభుత్వ భూమి ఇక్కడ ఎవరూ ఆక్రమణలు చేయరాదని చేస్తే శిక్షార్హులు అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దాన్నీ లెక్కచేయని అక్రమార్కులు గత రాత్రి హెచ్చరిక బోర్డును తొలగించి సదరు భూమిని మరోసారి ఆక్రమించే ప్రయత్నం చేసారు.ఇదే విషయమై స్థానిక తహసీల్దార్ ని వివరణ కోరగా ఈ ఘటన వెనుక ఎంతటి వారున్నా వదిలేది లేదని, పోలీసు స్టేషన్లో నూ పిర్యాదు చేసినట్లు తెలిపారు.




# రజక యువకులకు ఉపాధి కల్పించాలి

- తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస్తాల సంపత్

కరీంనగర్, ఫిబ్రవరి22 (నినాదం న్యూస్) : రాష్ట్రంలోని రజక నిరుద్యోగులు రజక వృత్తి చేయలేకపోతున్నారని ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ రజక సంఘం అధ్యక్షులు పూసాల సంపత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ, కొన్ని సామాజిక కులాలకే అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వచ్చే మార్చి బడ్జెట్లో రజకులకు వెయ్యి కోట్లు కేటాయించాలని రజక కార్పొరేషన్ ద్వారా అందించి ఆదుకోవాలని అన్నారు రేపు సంత్ గార్గే బాబా 149వ జయంతిని విజయవంతం చేయండి దేశ స్వచ్ఛభారత సృష్టికర్త సంత గార్గే బాబా రజక 149వ జయంతిని రాష్ట్రంలోని రజక సంఘాలు ఘనంగా నిర్వహించు కోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరపాలనుకున్న గ్రామ మండల జిల్లా కేంద్రాల్లో రజక సంఘాలు ఘనంగా జరుపుకోవాలని మహారాష్ట్రలో అనేక ఆశ్రమ పాఠశాలలు పేద విద్యార్థుల కోసం వసతి గృహాలు నిర్వహించారని అంబేద్కర్ గురువుగా భావించిన గార్గే బావను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడంలో విఫ్లమయ్యే అని అన్నారు ఆయన



వెంట జిల్లా అధ్యక్షులు పూసాల శ్రీకాంత్, మునిగంటి అశ్విన్, బిజిగిరి నవీన్, రమేష్, గూడెపు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఓటిటికి ముందే టీవీల్లో సక్రాంతికి వస్తున్నాం మూవీ




విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాఓటిటికి ముందే టీవీలో ప్రేక్షకులను అలరించనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓటీటీ లవర్స్‌కి షాక్ ఇస్తూ.. ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమాను ఓటీటీ కంటే ముందుగా టీవీలో టెలికాస్ట్ చేయబోతున్నట్లు ప్రకటించింది. మార్చి 1 సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ఈ సినిమా ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. మరోవైపు ఈ చిత్రం ఓటీటీ తేదీ మరింత ఆలస్యం కాబోతున్నట్లు తెలుస్తుంది.



## ఛావాకు మోడీ ప్రశంసలు

సంతోషాన్ని వెల్లడించిన నటుడు విక్కీ కౌశల్

విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా' పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించడంపై నటుడు విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహరాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం అని పేర్కొన్నారు. 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహరాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు. విడుదలైన తొలి వారంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా వసూలుచేసినట్లు విశ్లేషకుల అంచనా.

## ఓదెల-2లో నాగసాధుగా తమన్నా




మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.

# హిచ్‌కాక్ రెండో ఎడిసన్‌ను ప్రారంభించిన చిరు

ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ,ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలై, పుస్తకాలన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... 'హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి' అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.






# చిరంజీవి హీరోగా నాని చిత్ర నిర్మాణం

- కోర్ట్ సినిమా అద్భుతంగా ఉంటుందని వెల్లడి

చిరంజీవి కథానాయకుడిగా నాని ఓ సినిమా నిర్మించనున్నారు. 'దసరా' ఫేం శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన నానితో 'ప్యారడైజ్'సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తయ్యాక చిరంజీవి సినిమా మొదలుపెట్టే అవకాశం ఉందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాతగా నాని ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది చిత్రీకరణ ప్రారంభించుకోనుందని నాని స్వయంగా వెల్లడించారు. శుక్రవారం జరిగిన 'కోర్ట్' సినిమా కార్యక్రమంలో నాని మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీశ్ దర్శకుడిగా నాని సమర్పణలో 'కోర్ట్' సినిమా తెరకెక్కింది. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా. ఈ నేపథ్యంలో నాని ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫస్ట్ హియరింగ్ విత్ మీడియా పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేసి సినిమా విశేషాలు చెప్పుకొచ్చారు.'అందమైన ప్రేమకథ.. బలమైన డ్రామా.. గొప్ప సందేశం..అలాగే హర్ష – శ్రీదేవి నటన.. వాళ్ల అందమైన ప్రేమకథ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా పూర్తయ్యే సరికి తప్పకుండా అందరికీ పోక్సో చట్టం గురించి ఓ అవగాహన వస్తుంది. ఇది తప్పకుండా పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని వాస్తవ సంఘటనల్ని.. దాని తాలూకూ కేసుల్ని ఆధారం చేసుకుని ఫిక్షనల్‌గా ఈ చిత్ర కథను అల్లుకున్నాం. నాని నిర్మాణంలో చేయడం వల్ల ఇది మరింత ఎక్కువ మందికి చేరువ చేసే అవకాశం దొరికింది. పోక్సో చట్టానికి సంబంధించిన ఓ సున్నిత అంశాన్ని ఈ సినిమాలో చర్చించనున్నామని అన్నారు దర్శకుడు రామ్ జగదీశ్. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. నాకు కోర్టు రూం డ్రామా చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ కథ విన్నప్పుడు అందరికీ స్ఫూర్తినిచ్చే సినిమా అవుతుందనిపించింది. దీన్ని చూశాక తప్పకుండా న్యాయ వ్యవస్థపైనా.. న్యాయవాదులపైనా గౌరవం రెట్టింపవుతుందని నమ్ముతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష్ రోషన్, దీప్తి గంటా, శ్రీదేవి పాల్గొన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741